


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 17-04-2021 | VIJAYABHANU DAILY ⭑ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 185 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### అమూల్‌తో ఒప్పందం..

## రైతులకు ఎంతో మేలు

- అమూల్ ప్రాజెక్ట్‌పై సీఎం వైఎస్ జగన్ సమీక్ష
- గుంటూరు జిల్లాలో 'అమూల్ పాల వెల్లువ' ప్రాజెక్ట్ ప్రారంభం
- పాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్




తాడేపల్లి: డెయిరీ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అమూల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. అమూల్ ప్రాజెక్ట్‌పై సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. అనంతరం గుంటూరు జిల్లాలో 'అమూల్ పాల వెల్లువ' ప్రాజెక్ట్‌ను వర్చువల్ విధానంలో ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ, పాల సేకరణలో ఉన్న మహిళలకు స్వయం ఉపాధి ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. అమూల్ ద్వారా ఇప్పటికే 400 గ్రామాల్లో పాలసేకరణను చేపట్టామని తెలిపారు. గుంటూరు జిల్లాలో 180 గ్రామాల్లో పాలసేకరణకు శ్రీకారం చుట్టామని.. చిత్తూరు జిల్లాలో మరో 170 గ్రామాల్లో పాలసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని సీఎం తెలిపారు.

"అమూల్ సంస్థ ప్రపంచంలోనే 8వ స్థానంలో ఉంది. అమూల్ ఒక సహకార సంస్థ.. అక్కచెల్లెమ్మలే వాటాదారులు. అమూల్‌తో ఒప్పందం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతోంది. అమూల్ సంస్థ లాభాలను పాడి రైతులకే తిరిగి చెల్లిస్తున్నారని" సీఎం పేర్కొన్నారు.

## ఆక్సిజన్ ట్యాంకర్లు 24 గంటలు తిరగాల్సిందే

### ఆక్సిజన్ లభ్యతపై మోదీ కీలక సమీక్ష



దిల్లీ: కరోనా మహమ్మారి కల్లోలం సృష్టిస్తున్న నేపథ్యంలో దేశంలో మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్ లభ్యత, సరఫరాపై ప్రధాని నరేంద్ర మోదీ సమీక్షించారు. వైద్య, ఉక్కు, రవాణా శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ పలు కీలక సూచనలు చేశారు. కేంద్రమంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం సమన్వయంతో వ్యవహరించడం ఎంతో ముఖ్యమన్నారు. కొవిడ్ ఉద్ధృతి అధికంగా ఉన్న 12 రాష్ట్రాలైన- మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, యూపీ, దిల్లీ, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పంజాబ్,

తరువాయి 2లో..

### కోవిడ్ నియంత్రించడానికి రాష్ట్ర ప్రభుత్వం

## పూర్తి సన్నద్ధతతో ఉంది

### రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి




విశాఖపట్నం : కోవిడ్- 19 సెకెండ్ వేవ్ తీవ్రంగా ప్రభావం చూపుతున్నదని,, కోవిడ్ నియంత్రించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సన్నద్ధతతో ఉన్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన జిల్లా కలెక్టర్లు, ఎస్ పి లు, ఇతర ఉన్నతాధికారులతో తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి

తరువాయి 2లో..



## ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావు కన్నుమూత



హైదరాబాద్: ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావు కన్నుమూశారు. నెల రోజుల క్రితం కిమ్స్ ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. కాకర్ల సుబ్బారావు 1925లో కృష్ణా జిల్లా పెదముత్తేవిలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. పాఠశాల విద్యాభ్యాసం

తరువాయి 2లో..

## పవన్‌కల్యాణ్‌కు కరోనా పాజిటివ్



హైదరాబాద్: సినీ నటుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కరోనా బారిన పడ్డారు. ఇటీవల ఆయన స్వీయ నిర్బంధంలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. తాజాగా చేసిన పరీక్షల్లో ఆయనకు పాజిటివ్

తరువాయి 2లో..

# మురికి వాడల అభివృద్ధి ప్రభుత్వ బాధ్యత

- ◆ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రోజుల వ్యవధిలో చేసి చూపించాం
- ◆ మురికి వాడల్లో జీవనం సాగిస్తున్న వారికి మెరుగైన వితం కల్పించడమే లక్ష్యం

### రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి స్పష్టీకరణ




కంచరపాలెం : మురికి వాడల్లో మౌలిక వసతులు కల్పించటంతో పాటుగా ఆయా ప్రాంతాలను అబివృద్ధి పరచడం ప్రభుత్వ బాధ్యతని రాజ్య సభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి పెర్కొన్నారు. ఈమేరకు ఉత్తర నియోజక వర్గం పరిధి జీవీఎంసీ 51 వ వార్డు ఏకలవ్య కోలని తదితర ప్రాంతల్లో 1.76 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అబివృద్ధి పనులకు సంబందించి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు.

ఆంతకు ముందు కార్యక్రమంలో పాల్గున్న విజయ్ సాయి రెడ్డి, రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు , ఎంపీ ఎం.వి.వి సత్యనారయణ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , జీవీఎంసీ కమిషనర్ సృజన, వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె.రాజు, డిప్యూటీ మేయర్లు జీయని శ్రీధర్, కట్టుమూరి సతీష్ తదితరులు అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని ప్రారంభించారు.



ఈ సందర్బంగా రాజ్య సభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏకలవ్య కోలని లో తాను పర్యటించి వారి సమస్యను చూసానన్నారు. ఏకలవ్య కోలని 6 ఎకరాల 84 సెంట్ల విస్తీర్ణంలో ఉందని అందులో సుమారు 80 కు పైగా సంచార జాతులకు చెందిన ప్రజలు నివాసముంటున్నారని కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కోవటాన్ని గుర్తించమన్నారు. వారికి మెరుగైన సౌకర్యాలు అందించే విధగా వారికి మౌలిక వసతులు కల్పించటంతో పాటుగా వారికి అదే స్థలంలో ఇళ్ల పట్టాలు అందజేస్తామన్నారు. మిగులు భూమి ని వారి సౌకర్యార్థం పార్క్ లు సామాజిక భవనాలు నిర్మిస్తామన్నారు. అయితే కొంత మంది సదరు స్థలంలో కొంత భాగం

తరువాయి 4లో..

## ప్రధాని మోదీకి సీఎం వైఎస్ జగన్ లేఖ

### 60 లక్షల డోసుల వ్యాక్సిన్ పంపాలని విజ్ఞప్తి

అమరావతి : కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రానికి 60 లక్షల డోసుల వ్యాక్సిన్ పంపాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లేఖ రాశారు. టీకా ఉత్సవ్‌లో భాగంగా ఒక్కరోజే 6,28,961 డోసులు ఇచ్చినట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ విషయంలో ఏ రాష్ట్రంతో పోల్చినా ఏపీలోనే ఎక్కువ డోసులు ఇచ్చామని సీఎం తెలిపారు. గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థ వల్లే ఇది సాధ్యమైందన్నారు. ప్రతి 50 కుటుంబాల అవసరాలను ఒక వాలంటీరు తీరుస్తున్నారని ప్రధానికి వివరించారు. వ్యాక్సిన్ డ్రైవ్‌ను ఏపీలో వాలంటీర్లు సమర్థంగా చేపట్టారన్నారు. అర్హత ఉన్న ప్రతీ వ్యక్తికి వ్యాక్సిన్ అందేలా చూస్తున్నామన్నారు. వచ్చే మూడు వారాల్లో ఏపీలో 45 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరికి వ్యాక్సిన్ అందిస్తామని తెలిపారు. ఆ లక్ష్య సాధన కోసం ఏపీకి 60 లక్షల డోసులు కేటాయించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.



# ఊహకందని కలెక్షన్స్ వకీల్ సాబ్ సొంతం

## - మహిళా విజయానికి నాంది - జనసేన ఉత్తరాంధ్ర నాయకులు డాక్టర్ రఘు బొడ్డేపల్లి





విశాఖ సిటీ : జనసేన పార్టీ అధినాయకులు, ప్రముఖ సినీ హీరో పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్ సినిమా విడుదలైన రోజు నుంచి తెలుగు రాష్ట్రాల్లో అన్ని థియేటర్లో కలెక్షన్ల పర్వం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులోభాగంగా విశాఖపట్నంలోని వకీల్ సాబ్ విడుదలైన అన్ని థియేటర్లో ఊహలకందని కలెక్షన్లతో విజయదుందుభి మరోగిస్తుంది. ఇందులో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లాల జనసేన నాయకులు డాక్టర్ రఘు బొడ్డేపల్లి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ విజయోత్సవాన్ని పురస్కరించుకొని పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల జనసేన నాయకులు డాక్టర్ బొడ్డేపల్లి రఘు మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న మహిళల పట్ల, మహిళా హక్కుల పట్ల అవగాహన కలగాలంటే సావయాజిక బాధ్యత గల ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని తిలకించాలని ఆయన కోరారు. ఈ చిత్రం కుటుంబ సమేతంగా వీక్షించాలని సినీ ప్రేక్షకులను కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘ సేవకుడు డాక్టర్ బొగ్గ శ్రీను, 54వ వారం టిడిపి యువ నాయకుడు కార్తీక్ కుట్టా , జనసైనికులు సాయి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ స్కూల్ లకు ధీటుగా

# అంగన్వాడీ కేంద్రాలు



కంచరపాలెం : నాడు -నేడు కార్యక్రమంలో బాగంగా ప్రయివేట్ స్కూల్ లకు ధీటుగా అంగన్వాడీ వైఎస్ .ఆర్ ప్రీ ఫైమరీ స్కూల్ నిర్వహించే విదంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందని స్త్రీ , శిశు సంక్షేమ శాఖ నోడల్ అధికారిణి శ్రీ కళా పెర్కొన్నారు .

ఈమేరకు ఉత్తర నియోజక వర్గం పరిధి కంచరపాలెం జై .ప్రకాష్ నగర్ వద్ద నున్న అంగన్వాడీ కేంధ్రంలో శుక్రవారం ఎర్పాటు చేసిన అంగన్వాడీ అబివృద్ధి కమిటీ శిక్షణ తరగతుల్లో ఆమే పాల్గున్నారు .

ఈసందర్బంగా ఆమే మాట్లడుతూ ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 పరిధి లో నాడు -నేడు కార్యక్రమంలో బాగంగా 12 అంగన్వాడీ పాత భవనాలు స్ధానంలో నూతన అంగన్వాడీ కేంద్రా లు నిర్మించడం జరుగుతుందని అన్నారు.

అందులో సుమారు కోటి ఎనిమిది లక్షల వ్యాయంతో 9 నూతన భవనాల నిర్మాణం, 3 అంగన్వాడీ కేంద్రాల అధునీకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ఇందుకు సంబందించి అంగన్వాడీ అబివృద్ధి కమిటీ ను ఏర్పాటు చేసామని అందులో సచివాలయం ఎం.ఎస్.కే, ఇంజినీరింగ్ అసిస్టెంట్ , ఐ .సి.డి.ఎస్ సూపర్ వైజర్లు , అంగన్వాడీ కార్యకర్త , 3 సంవత్సరాల పిల్లల తల్లి కమీటీ సభ్యులుగా వ్యవహరిస్తారన్నారు .

వీరందరూ ఐ .సి.డి.ఎస్ సీడీపీఓ పర్యవేక్షణలో వుంటారని అన్నారు .

అంగన్వాడీ నిర్మాణ పనులను నిత్యం ఆయా కమిటీ సభ్యులు పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గున్న ఐ .సి.డి.ఎస్ అర్భన్ - 1 రమణకుమారి మాట్లడుతూ అంగన్వాడీ కేంద్ర నూతన భవన నిర్మాణం కొరకు సెక్టర్ సూపర్ వైజర్ స్థల పరిశీలన చేసి, నివేదిక తయారు చేసి శాఖా పరంగా ప్రతిపాదనలు పంపిస్తారన్నారు.

ముక్యంగా అంగన్వాడీ కేంద్ర నూతన భవన నిర్మాణం చేయుటకు లబ్దిదారులకు ఎట్టి అభ్యంతరం లేకుండా అందరికీ అనుకూల మైనదని తీర్మానం చేసుకోవాలని వివరించారు.

అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంబించారు.

కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ అర్భన్ - 1 సెక్టార్ సూపర్ వైజర్ లు మానస, శ్రవంతి, రాజేశ్వరి, వరలక్ష్మి, సచివాలయం కార్యదర్శు లు పాల్గొన్నారు.

## వైద్య సేవలకు 104 నంబరుకు ఫోన్ చేయండి

శ్రీకాకుళం : ప్రజలు కోవిడ్ వైద్య సేవలు అందుటకు 104 ఫోన్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పేషెంట్ కు మూడు గంటల్లో సేవలు అందించాలని ఆయన ఆదేశించారు.జిల్లా కలెక్టర్లు 104 సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. కోవిడ్ చికిత్స ఉచితంగా అందాలని సి.యం అన్నారు. జిల్లా కలెక్టర్లతో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కోవిడ్ చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.గత కోవిడ్ పరిస్థితుల్లో అధికార యంత్రాంగం ప్రశంసనీయ పనితీరు కనపరిచారన్నారు. అదే ఉత్సాహం, చిత్తశుద్ధి ప్రస్తుతం అవసరమని, మరోసారి సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కోవిడ్ టీకాతో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అయితే టీకా ఉత్పాదకత సరఫరా ఆధారంగా టీకా కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో తీసుకున్న చర్యల వలన మరణాల రేటు తక్కువగా ఉందని, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్న ప్రదేశాలు కంటే మెరుగ్గా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. అధికంగా కేసులు వస్తున్న జిల్లాల కలెక్టరు మరింత అప్రమత్తం కావాలని సి.యం పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా కోవిడ్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. ప్రాథమిక కాంటాక్ట్ లను, పూర్తి అనుమానాస్పదం ఉన్నవారికి టెస్టింగ్ లు (focussed testing) జరగాలని ఆయన తెలిపారు. ఆసుపత్రులకు ఆలస్యంగా రావడం మూలంగా కొంత మంది చనిపోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి పరిస్థితి ఎక్కువగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. ఆశా కార్యకర్త, వాలంటీర్ల, ఏ.ఎం.ఎం తదితర సిబ్బంది సేవలు వినియోగించుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రుల సంసిద్ధత ఉండాలని, జిల్లా కలెక్టర్లు ప్రతి క్షణం పర్యవేక్షణ చేయాలని అన్నారు.

## వివాహిత అదృశ్యం



మర్రిపాలెం : వివాహిత అదృశ్యమైన ఘటన కంచరపాలెం పోలీసు స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. ఘటనకు సంబందించి కంచరపాలెం పోలీసు లు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. తాటిచెట్ల పాలెం రైల్వే న్యూ కోలని ప్రాంతానికి చెందిన గంగాడ గౌరీ ( 22 ) కు నాలుగు నెలల క్రితం వివాహమైంది . అయితే ఉన్నత చదవు కోసం తల్లి దండ్రుల వద్ద నే వుంటూ బుల్లయ్య కళాశాలలో ఎం .ఎస్ .సి ( మైక్రో బయాలజీ ) మొదటి సంవత్సరం చదువుతుంది. ఈక్రమంలో ఈ నెల 12 వ తేది ఉదయం బయటకి వెళ్తున్నానంటూ చెప్పి వెళ్ళిన గౌరీ ఎంత సేపటి తిరిగి రాలేదు .

చుటుప్రక్కల, బందువుల ఇళ్లలో వెతికిన ప్రయోజనం లేకపోవటంతో వివాహిత తండ్రి గంగాడ కుమార స్వామి శుక్రవారం కంచరపాలెం పోలీసు లకు పిర్యాదు చేసారు. పిర్యాదు స్వీకరించిన కంచరపాలెం పోలీసు లు సి.ఐ కృష్ణరావు నేతృత్వంలో హెచ్ .సి నర్సింహ మూర్తి దర్యాప్తు చేపట్టారు.

## దేశంలో స్టార్టప్ కంపెనీలకు అనుకూల పరిస్థితులు

### గీతం వెబ్‌నార్‌లో అజిత్ ఖురానా




సాగర్‌నగర్ : స్టార్టప్ కంపెనీల ఏర్పాటు ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా యువత ఎదగడానికి అనుకూలమైన పరిస్థితులు భారతదేశంలో ఉన్నాయని ప్రముఖ పారిశ్రామిక రంగ నిపుణుడు, రచయిత అజీత్ ఖురానా పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇ-క్టబ్, నార్త్ ఈస్ట్రన్ విశ్వవిద్యాలయం (యుఎస్ఎ) సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన "విజయవంతమైన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఉండవలసిన లక్షణాలు" అనే వెబ్‌నార్‌లో ఆయన ప్రసంగించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తగా ఎదగాలనుకునే వారు నిర్ధేశిత లక్ష్యాలతో పాటు మార్కెట్ అధ్యయనం, లాభ, నష్టాలను సమంగా పరిగణించే స్థిరత్వాన్ని కలిగి ఉండాలన్నారు. ఔత్సాహిక వ్యాపార వేత్తలుగా మారాలనుకునే స్వభావం కొత్త విషయం కాదని చిన్న దుకాణాలు, వర్క్‌షాప్‌లు, వ్యాపారలు పూర్వం నుంచి ఉన్నవేనని ఆయన పేర్కొన్నారు. పాశ్చ్యాత్య దేశాల ప్రభావంతో భారతదేశంలో స్టార్టప్ సంస్కృతి విస్తరిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్తగా స్టార్టప్ సంస్కృతి ఆవిర్భవించాక స్వంతంగా వ్యాపారం, వివిధ రకాల ఐటి పరిశ్రమలు, ఆహర సంబంధ వ్యాపారాలను ప్రారంభించడంతో వేగం పెరిగిందన్నారు. భారతీయ సమాజం, గ్రామీణ, పట్టణ జనాభా అవసరాలు దేశీయంగా విస్తృత మార్కెట్ అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. వినియోగదారుడి అవసరాలు, ఖర్చు చేసే స్వభావం, పెట్టుబడులకు అవకాశాలను యువత లోతుగా అద్యయనం చేసి ముందుకు అడుగువేయాలన్నారు. యువతరం ఈ రంగంలో వత్తిడులన తట్టుకుని విజేతలుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో గీతం వెంచర్ డవలప్‌మెంట్ సెల్ డైరక్టర్ లెబెన్‌జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఆక్సిజన్ లభ్యతపై మోదీ కీలక సమీక్ష

హరియాణా, రాజస్థాన్‌లో ఆక్సిజన్ సరఫరాపై ఆరా తీసినట్టు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. అలాగే, వచ్చే 15 రోజుల వరకు ఆక్సిజన్ లభ్యత, వినియోగం గురించి సమీక్షించారు. కరోనా తీవ్రత అధికంగా ఉన్న 12 రాష్ట్రాల్లోని వివిధ జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను అధికారులు ప్రధాని ముందుంచారు.

దేశ వ్యాప్తంగా 24 గంటల పాటు ఆక్సిజన్ ట్యాంకర్లు తిరిగేందుకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని ప్రధాని ఆదేశించారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఆక్సిజన్ ఉత్పత్తి గురించి అధికారులు వివరించగా.. ప్రతి ప్లాంట్ సామర్థ్యం ప్రకారం ఉత్పత్తిని పెంచాలని మోదీ సూచించారు. సిలిండర్ ఫిల్లింగ్ ప్లాంట్‌లు అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ 24 గంటలు పనిచేసేందుకు అవకాశం కల్పించాలని ఆయన ఆదేశించారు. డ్రైవర్లు షిఫ్టుల విధానంలో ఆక్సిజన్ సరఫరా చేయాలన్నారు.

## ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావు కన్నుమూత

చల్లపల్లిలో, కళాశాల విద్యాభ్యాసం మచిలీపట్నం హిందూ కళాశాలలో సాగింది. విశాఖ ఆంధ్ర వైద్య కళాశాల నుంచి డాక్టర్ పట్టా పొందారు. 1951లో హౌస్ సర్జన్ చేసిన తర్వాత వైద్యంలో ఉన్నత విద్య కోసం ప్రత్యేక పారితోషికంతో అమెరికా వెళ్లారు. అమెరికా రేడియాలజీ బోర్డు పరీక్షల్లో 1955లో ఉత్తీర్ణులయ్యారు. న్యూయార్క్, బాల్టిమోర్ నగరాల్లోని ఆసుపత్రుల్లో 1954 నుంచి 56 వరకు పనిచేశారు. 1956లో స్వదేశానికి తిరిగి వచ్చి హైదరాబాద్‌లోని ఉస్మానియా వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. ఆ తర్వాత ఉస్మానియా కళాశాలలోనే ప్రధాన రేడియాలజిస్టుగా పదోన్నతి పొందారు.

### నిమ్స్ అభివృద్ధికి విశేష కృషి..

1970లో సుబ్బరావు మళ్లీ అమెరికా వెళ్లారు. యునైటెడ్ కింగ్‌డమ్ వారి ఫెల్లో ఆఫ్ రాయల్ కాలేజి ఆఫ్ రేడియాలజిస్టు పట్టా పొందారు. ఆ తర్వాత అమెరికాలోని అనేక అసుపత్రులలో పనిచేశారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా తొలి అధ్యక్షుడిగా సేవలందించారు. 1986లో ఎన్టీ రామారావు ప్రవాస ఆంధ్రులకు చేసిన విజ్ఞప్తి మేరకు కాకర్ల స్వదేశానికి తిరిగి వచ్చి హైదరాబాద్ నిమ్స్‌లో కీలక బాధ్యతలు చేపట్టారు. నిమ్స్‌లోని అన్ని విభాగాలను అభివృద్ధి చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటైన స్థాయికి నిమ్స్‌ను తీసుకొచ్చారు. రేడియాలజీ విభాగంలో అనేక పుస్తకాలు, జర్నల్స్‌లో పరిశోధనా వ్యాసాలు రాసిన డాక్టర్ కాకర్ల దేశ.. విదేశాలలో వైద్య ఉపన్యాసాలు ఇచ్చారు. 50 ఏళ్ల అనుభవంలో అనేక బహుమతులు, సత్కారాలు పొందారు. వైద్యశాఖకు, మానవాళికి చేసిన సేవకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం నుంచి 2000 సంవత్సరంలో పద్మశ్రీ అవార్డు పొందారు.

### కాకర్ల సేవలను స్మరించుకున్న సీఎం కేసీఆర్

నిమ్స్ మాజీ డైరెక్టర్, ప్రముఖ వైద్యుడు కాకర్ల సుబ్బారావు మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వైద్య రంగానికి కాకర్ల చేసిన సేవలను ఈ సందర్భంగా సీఎం స్మరించుకున్నారు. నిమ్స్ డైరెక్టర్‌గా ఆయన చేసిన కృషి గొప్పదన్నారు. కాకర్ల కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### కాకర్ల మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు: చంద్రబాబు

ప్రముఖ వైద్యుడు కాకర్ల సుబ్బారావు మృతిపట్ల తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. "50 ఏళ్లకు పైగా వైద్య సేవలతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. ఆయన మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు. నేటి యువతకు కాకర్ల సుబ్బారావు ఆదర్శం. కాకర్ల పరిశోధనా వ్యాసాలు, పుస్తకాలకు అంతర్జాతీయంగా ప్రశంసలు దక్కాయి" అని చంద్రబాబు అన్నారు.

## పవన్‌కల్యాణ్‌కు కరోనా పాజిటివ్

వచ్చింది. వైద్యుల ఆధ్వర్యంలో ఆయనకు చికిత్స జరుగుతోందని జనసేన పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. "జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌కు కొవిడ్ సోకినట్లు నిర్ధారణ కావడంతో నిపుణులైన వైద్యుల ఆధ్వర్యంలో ఆయనకు చికిత్స జరుగుతోంది. ఈనెల 3న తిరుపతిలో పాదయాత్ర, బహిరంగ సభలో పాల్గొని పవన్ హైదరాబాద్ చేరుకున్నారు. అనంతరం కరోనా టెస్ట్ చేయించుకోగా, నెగెటివ్ వచ్చింది. అయినా వైద్యుల సూచన మేరకు వ్యవసాయ క్షేత్రంలో క్వారంటైన్‌లో ఉన్నారు. తాజాగా కొద్ది పాటి జ్వరం, ఒళ్లు నొప్పులు ఇబ్బంది పెడుతుండటంతో మరోసారి కరోనా పరీక్షలు చేయించుకోవడంతో ఫలితం పాజిటివ్ అని వచ్చింది. ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ తంగెళ్ల సుమన్ ఆధ్వర్యంలో పవన్‌కు చికిత్స అందిస్తున్నారు. ఊపిరితిత్తుల్లో కాస్త నిమ్ము చేరడంతో యాంటీ వైరల్ మందులతో చికిత్స అందిస్తున్నారు." "పవన్‌కల్యాణ్‌కు పాజిటివ్ అని తెలియడంతో ఆయన సోదరుడు చిరంజీవితో పాటు సురేఖ, రామ్‌చరణ్, ఉపాసన, నిర్మాత నాగవంశీలు ఎప్పటికప్పుడు పవన్ ఆరోగ్యం గురించి తెలుసుకుంటూ అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అపోలో నుంచి కూడా ఒక వైద్య బృందం పవన్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. తన ఆరోగ్యం నిలకడగానే ఉందని, త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలు, అభిమానుల ముందుకు వస్తానని పవన్ కల్యాణ్ తెలిపారు" అని జనసేన పార్టీ తెలిపింది.

## కోవిడ్ నియంత్రించడాని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సన్నద్ధతతో ఉంది

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 కాల్ సెంటర్ నిర్వాహణపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. కోవిడ్ పేషెంట్ ప్రైమరీ కాంటాక్టులందరికి పరీక్షలు చేయాలని తెలిపారు. హెల్త్ కేర్ సిబ్బంది, ఫ్రంట్ లైన్ వర్కర్లు అందరికి తప్పని సరిగా వ్యాక్సిన్ వేయాలని తెలిపారు. ఆసుపత్రులలో ఆక్సిజన్ లభ్యతపై,, బెడ్స్ లభ్యత తదితర విషయాలపై కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. గత సంవత్సరం కోవిడ్ - 19 నియంత్రణకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమర్ధవంతంగా పని చేసిందని, ప్రస్తుతం కూడా అలాగే పని చేసి సేవలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు, పి.అరుణ్ బాబు, ఆర్ .గోవిందరావు, జి.వి.ఎం .సి కమిషనర్ జి.సృజన, రూరల్ ఎస్ పి బి.కృష్ణారావు, జెడ్ పి సి ఇ ఓ నాగార్జున సాగర్ , డి ఎం అండ్ హెచ్ ఓ సూర్యనారాయణ, కె జి హెచ్ సూపరింటెండెంట్ మైథిలి, ఎ ఎం సి ప్రిన్సిపల్ పి.వి.సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్పీకర్ తమ్మినేని ని మర్యాదపూర్వకంగా కలిసిన కె కె రాజు



విశాఖ సిటీ : విశాఖ నగరానికి విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంని విశాఖ సర్క్యూట్ హౌస్ లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆయననుశాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ 5 కమిషనర్ సింహాచలం పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను

# తమ తాబేదార్లకు కట్టబెడితే సహించేది లేదు



గాజువాక : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 63 వ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు వై.మస్తాన్ప శుక్రవారం ప్రారంభించారు. వీరిని ఉద్దేశించి మస్తాన్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తనకు నచ్చినట్టుగా ప్రభుత్వ రంగాన్ని తన తాబేదార్ల లకు కట్టబెడితే ప్రజలు తిరగబడతారని ఆయన అన్నారు. ఇప్పటికే అనేక కార్యక్రమాలతో ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్దామని ఆయన వివరించారు. నాలుగు నెలలుగా ఢిల్లీలో దీక్ష చేస్తున్న రైతాంగ పట్టుదల మనకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఇప్పటికే 300 మంది రైతులు దీక్షా స్థలాల్లో నే అమరుల అయ్యారని అయినా ఉద్యమం ఆగలేదు అని ఆయన తెలియజేశారు. ఈ మహోద్య మానికి నాయకత్వం వహిస్తున్న రైతు నేతలు మన విశాఖ వస్తున్నారని ఆ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేయాలని ఆయన తెలిపారు. దీనిలో ప్రతి ఒక్కరు పాల్గొని ఆ సభలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సభ్యులు శ్రీనివాసరాజు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ పై జరుగుతున్న దుష్ప్రచారాలు పై ప్రజలకు వివరించడం మన అందరి ప్రధాన కర్తవ్యంగా భావించాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రైవేటీకరణ వ్యతిరేక నిర్ణయాన్ని ప్రశ్నిస్తున్న కార్మిక వర్గం ఒకవైపు, రైతాంగ వ్యతిరేక చట్టాలను ప్రశ్నిస్తున్న రైతాంగం ఒకవైపు పోరాడుతున్నారని ఆయన వివరించారు. ఈ ఐక్య ఉద్యమాలతోనే కేంద్ర బిజెపి ప్రభుత్వం కుటిల, కుతంత్రం రాజకీయాలను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలన్నీ తమ వెంట ఉన్నాయని వారి సహకారంతోనే ఈ ఉద్యమాన్ని మహోద్యమంగా మలచాలని ఆయన అభ్యర్థించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా తమ నిరసన గళాన్ని వినిపిస్తున్న అది విన నట్టు నటిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రైతు కార్మిక ఐక్య సంఘటన ద్వారా ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పోరాట కమిటీ నేతలు తమ సందేశాలతో కార్యకర్తలను సభకు సమాయత్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ నుంచి ఆర్ఎంహెచ్పి, ఆర్ఎండి విభాగాల కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఆత్మీయ సన్మాన సభ



విశాఖపట్నం : 53వవార్డు మర్రిపాలెం శివ నగర్ కాలనీలో....

నూతనంగా ఎన్నిక కాబడిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్గా ఎన్నికయిన జియాని శ్రీధర్ మరియు 53వవార్డు కార్పొరేటర్గా ఎన్నికయిన బర్కత్ అలీ ఇరువురుకు 53వవార్డు వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు మరియు గ్రామ ప్రజలందరి ఆధ్వ ర్యంలో ఆత్మీయ సన్మాన సభను నిర్వహించారు.

## ఆర్.సి, లైసెన్సు కార్డులు పంపిణీ లేని కారణంగా

## ఫారం 6, 23లను అధికృత పత్రంగా వాడుకోవలెను

విశాఖపట్నం : ఆర్.సి మరియు లైసెన్సు కార్డులు రాష్ట్రం మొత్తం స్మార్ట్ కార్డులు పంపిణీ లేని కారణంగా ఆర్.సి మరియు లైసెన్సుకు సంబంధించిన కార్డు ప్రింటింగు ఆగిపోయినవి. కార్డులు మరల స్టాకు వచ్చిన తర్వాత ఆర్.సి మరియు లైసెన్సు కార్డులను ప్రింటు చేసి వారి వారి చిరునామా లకు స్పీడు పోస్టు ద్వారా పంపబడునని తెలియజేయడమైనది.

అప్పటి వరకు మా వెబ్ సైటు https://aprtacitizen. epragathi.org లో ఫారం 6 ని మరియు ఫారం 23 - ని డౌన్ లోడు చేసుకొని వాటిని అధికృత పత్రం గా వాడు కోవలసినదిగా పత్రికాముఖంగా యావన్మందికి తెలియజేయడమైనది.

# ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకునికి అరుదైన గౌరవం



వీసీ ప్రసాద రెడ్డి నుంచి
ఏఐఎల్ఏ సభ్యత్వ పత్రాన్ని స్వీకరిస్తున్న అభిషేక్

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్‌కు అరుదైన గౌరవం లభించింది. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అప్లయిడ్ లింగ్విస్టిక్స్ భారతీయ సభ్యునిగా క్రిష్ణవీర్ అభిషేక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభిషేక్‌ను అభినందించారు. సభ్యత్వ పత్రాన్ని అభిషేక్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రతీ సబ్జెక్టులో లింగ్విస్టిక్స్ ప్రాధాన్యత, ప్రాముఖ్యత పెరుగుతోందన్నారు. అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సభ్యునిగా డాక్టర్ క్రిష్ణవీర్ అభిషేక్‌కు రీజనల్ కేంద్రాలను భారత్‌లో ఏర్పాటు చేయడానికి ఐఏఏఎల్ కోరింది.

# యోగ గురువు కె.ఎ.రాజు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి విగ్రహాలు ప్రతిష్ఠంభన



పాడేరు : సద్గురు సేవా ఆశ్రమము ద్వారా కె.ఎ రాజు(యోగ గురువు) ఆధ్వర్యంలో అండిబ పంచాయితీ అండిబ గ్రామములో మరియు ఆడపరాయి, ఏ.కొత్తూరు గ్రామాలలో రెండు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహలు ప్రతిష్టించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా అండిబ సర్పంచ్ తామర్ల సత్యనారా యణ, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకట రమణ, పాడి రాజారావు వైస్ సర్పంచ్ అండిబ, రామారావు, అప్పన్న, సత్యం నాయుడు,దేవి నాయుడు, వార్డు మెంబర్లు, సత్యనారాయణ ఫీల్డ్ అసిస్టెంట్,విశ్వనాధ్, స్కూల్ టీచర్స్, రవి, శివ, గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

## ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ కాటా ఛాంపియన్ షిప్-2021

# ప్రధమ బహుమతి పొందిన దూడ దేవి కి సన్మానం



భీమునిపట్నం : స్థానిక ఎం.హెచ్ స్కూల్ లో 10 వ తరగతి చదువుతున్న దూడదేవి పస్ట్ ఇంటర్నేషనల్ ఆన్లైన్ కాటా చాంపియన్ షిప్-2021 ప్రధమ బహుమతి పొందిన సందర్భంగా ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చెట్టు సింహాచలం ఆధ్వర్యంలో ఆమె సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాఠశాలల సూపర్ వైజర్ సంగం దొరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దూడదేవి ని సన్మానించారు. అనంతరం దూడదేవి ని అబిమానించారు. విద్యార్థులు నుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా మాస్కులు ధరించాలని, కోవిడ్ జాగ్రత్తలు తీసు కోవాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు అల్లాడ శ్రీనివాసరావు, సుజాత కుమారి, వెంకట్రావు, నయీమ్ అన్సారీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీని సందర్శించిన ఎమ్మెల్యే కళావతి

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్ర విశ్వ విద్యాల యాన్ని పాలకొండ శాసన సభ్యు రాలు విశ్వా సరాయి కళావతి సంద ర్శించారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాద పూర్వ కంగా సమావేశ మయ్యారు.

విశ్వవిద్యాలయం ప్రగతి, అభివృద్ధిని వీసీ ప్రసాద రెడ్డి వివరించారు.

అనంతరం ఎమ్మెల్యే కళావతిని వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.



ఎమ్మెల్యే కళావతికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

# గరగను మోసే మహిళకు సరుకులు పంపిణీ



భీమునిపట్నం : భీమిలి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ ఉత్సవాలు సందర్భంగా అమ్మవారి గరగను మోసిన అమ్మోరమ్మ కు టీడీపీ డివిజన్ ఆధ్వర్యంలో నిత్యా వసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భీమునిపట్నం టీడీపీ డివిజన్ అధ్య క్షుడు, రాష్ట్ర కార్యదర్శి గంటానూకరాజు గరగను మోసిన అమ్మోరమ్మ కు నిత్యా వసర సరుకులు అయిన బియ్యం, పప్పులు ,అదేవిధంగా చీరను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసరపు నాగరాజు, చురకల రమణ, ఎస్. జోగారావు, కోక్కిరి అప్పన్న, కె కామేష్, డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా పై జాగ్రత్తలు పాటించాలి

గొలుగొండ : గొలుగొండ మండలంలో కరోనాపై రెండవ విడత శిక్షణా కార్యక్రమంలో భాగంగా విఒఎలు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులతో కోవిడ్19పై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్యామ్ కోవిడ్ 19 నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యవతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ శ్యామ్

## రెండు గడ్డి కుప్పలు దగ్ధం

మాకవరపాలెం : పైడిపాలలో రెండు గడ్డి కుప్పలు కాలిబూడిదయ్యాయి. గ్రామంలో ఏలేరు కాలువకు ఆనుకొని పురంలక్ష్మీకి చెందిన పశువుల పాకతో పాటు గడ్డి కుప్పలు ఉన్నాయి. గ్రామానికి చెందిన వ్యక్తులు గతంలోనే పశువుల పాకను తొలగించి స్థలాన్ని ఖాళీ చేయాలని తనను బెదిరించినట్టు ఆమె విలేకర్ల వద్ద వాపోయింది. మూడు నెలలుగా వారి నుంచి వేధింపులు అధికంగా ఉన్నాయని, ఇందులో భాగంగా గడ్డి కుప్పలు దగ్ధమై ఉంటాయని ఆరోపించింది.

ఈ ఘటనపై...

పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.

# ఫిలిం యాక్టింగ్ కల్చరల్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అనాథలకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ



విశాఖపట్నం : శ్రీ విశాఖ కళాసాగర్ సంస్థ మరియు ఫిలిం యాక్టింగ్ కల్చరల్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎవరు లేనటువంటి అనాధలకు బిర్యానీ ప్యాకెట్ వ్యవస్థాపకులు కరెడ్ల అప్పలరాజు చేతుల మీదగా అందించడం మైనది. కమిటీ సభ్యులు కరెడ్ల రేవతి రామకృష్ణ నూకరాజు, లాయర్ రమా, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## 20 లీటర్లు సారాతో ఇద్దరు అరెస్టు



గొలుగొండ : మండలంలో చిన్నయ్యపాలెం పంచాయతీ శివారు అనంతసాగరం గ్రామంలో సారా విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో శుక్రవారం సిబ్బందితో దాడి చేసి సారా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని గొలుగొండ ఎస్సై ధనుంజనాయుడు తెలిపారు. గ్రామంలో డి.కొండమ్మ వద్ద 10 లీటర్ల సారా, మర్రా మాతయ్య వద్ద 10 లీటర్ల సారాను స్వాదీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

## పాఠశాల విద్యార్థినులకు కరోనా

కొయ్యూరు : కొయ్యూరు మండలం పెదమాకవరం గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థిలకు కరోనా నిర్ధారణ అయినట్లు కేడిపేట వైద్యాధికారి తెలిపారు. పాఠశాలలో 8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు కరోనా సోకిందన్నారు. దీంతో అప్రమత్తమైన అధికారులు నివారణ చర్యలు చేపట్టారు. పాఠశాలలో మరికొంత మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి వైద్య పరీక్షలు చేపడుతున్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### మృత్యుభయ నివారిణి మానసాదేవి!

'మనసా కశ్యపాత్మజా' అని చెప్పే మానసాదేవి ప్రకృతిలో వెలసిన మూడవ ప్రధానాంశ స్వరూపం. ఈమె కశ్యప ప్రజాపతి మానస పుత్రిక. పూర్వం భూమ్మీద మనుషుల కంటే అధికంగా పాములు ఉండేవట. అవి విచ్చలవిడిగా సంచరిస్తూ మానవాళిని భయభ్రాంతులకు గురిచేస్తుంటే కశ్యపముని తన మనసు నుంచి ఈ ఆది దేవతను సృష్టించాడు. ఈమె సర్పాలకు తిరుగులేని అధినేత్రి. మహాయోగేశ్వరి. పరాత్పరున్ని మనసులో నిలుపుకొంటుంది. సార్థక నామధేయ, వైష్ణవి, సిద్ధయోగిని. మూడు యుగాల పాటు శ్రీకృష్ణుని కోసం తపస్సు చేసింది.

'జరత్కారు' అనే మహాముని కఠినమైన బ్రహ్మచర్యాన్ని పాటిస్తుంటే, ఒకరోజు అతనికి పితృదేవతలు కలలో కనిపించి, 'నువ్వు వివాహితుడవై ఉత్తమ సంతానం పొంది మాకు పిండ ప్రదానం చేస్తే ఉత్తమగతులు కలుగుతాయని' చెప్తారు. దాంతో కశ్యపముని సలహా మీద మానసాదేవిని పెండ్లాడాడు. పరమశివుడు క్షీరసాగర మథనంలో హాలాహలాన్ని మింగగా, అది ఆయనపై పనిచేయకుండా చేసింది ఈ మానసాదేవియే. అందుకే, ఈమెను 'విష హరదేవి'గానూ పిలుస్తారు. గౌరవర్ణం కారణంగా ఆమెను అందరూ గౌరిగా ఆరాధిస్తుండటంతో 'జగద్గౌరి'గానూ స్థిరపడింది. ఆమె శివుడి శిష్యురాలు కావడంతో 'శైవి' అనే పేరు కూడా వచ్చింది.

మానసా దేవి మొదట విష్ణు భక్తురాలు కనుక 'వైష్ణవి' అయింది. పరీక్షిత్ మహారాజు కొడుకు జనమేజయుడు సర్పయాగం చేసే వేళ పాముల ప్రాణాలను కాపాడింది కనుక 'నాగేశ్వరి', 'నాగభగిని' అనే పేర్లతోనూ పిలువబడింది. హరుడి నుంచి సిద్ధయోగం పొందినందున 'సిద్ధయోగినీ' అయ్యింది. మరణించిన వారిని బతికించగలదు కాబట్టి, 'మృత సంజీవని'. మహాతపస్వి, మహాజ్ఞాని జరత్కారునికి ఇల్లాలైనందుకు 'జరత్కారువు ప్రియ'. ఆస్తికుడు అనే మునీంద్రునికి కన్నతల్లి కాబట్టి, ఆస్తికమాతగా పిలువబడింది. ఇలా ఆమెకు మొత్తం పన్నెండు పేర్లు. ఈ నామాలను పూజా సమయంలో పఠించిన వారికి సర్పభయం ఉండదు. పది లక్షల సార్లు పఠిస్తే 'స్తోత్ర సిద్ధి' కలుగుతుందని శాస్త్రం. దీని వల్ల మహా విషం తిన్నా జీర్ణించుకోగలుగుతారట. పడగెత్తిన పామును వాహనంగా చేసుకున్నందుకు నాగ గణమంతా ఆమెను సేవిస్తుంటారు.

యోగినే కాక నాగసాయిని కూడా. తపస్వరూపిణి. తపస్విలకు తపఃఫలాన్నిచ్చే తల్లిగానూ మానసాదేవిని భారతీయులు ఆరాధిస్తారు. 'జీవులన్నింటిలో భగవంతుడున్నాడని, ఏ ప్రాణినీ బాధించకూడదని, దేనివల్ల జరిగే మేలు దానివల్ల జరుగుతుందని' మన ధర్మశాస్త్రంలో చెప్పినట్లుగానే సర్పపూజ కూడా ఆచరణలోకి వచ్చింది. కొన్ని వేదమంత్రాలలో అయితే, సర్పమంత్రాలు ప్రత్యేకంగా ఉన్నట్టు 'దేవీ భాగవతం' చెప్తున్నది.

సర్పాలకు గుళ్లూ గోపురాలు పెద్దగా లేకున్నా ప్రకృతితో పాటు సర్పారాధన అనాదిగా మనకు ఆచారమైంది. ఆ సర్పాలకు అధిపతి ఈ దేవియే. మానవ సంతానానికి, సంపదలకు కూడా ఈ తల్లియే అధిపతి. హరిద్వార్‌లో మానసాదేవి ఆలయం ఉంది. ఈమె దయతోనే మనకు నాగుల అనుగ్రహం లభిస్తుంది. ఒంటి నిండా సర్పాలతో, తల మీద పడగతో, ఒడిలో పిల్లవాడితో ఉన్న మానసాదేవి శిల్పాలు మనకు అక్కడక్కడా కనిపిస్తాయి. ఈమె నాగపూజ్యయే కాదు, లోకపూజ్య కూడా. ఈ తల్లిని ఆరాధించినవారు సమస్త కామ్యాలు పొందుతారు. చెట్టుకొమ్మ, మట్టికుండ, నాగరాయి, పుట్ట ఇలా ఏ రూపంలోనైనా ఈమెను పూజిస్తారు. అసలు ఏ రూపం లేకుండానూ ధ్యానం చేయవచ్చు. ఇటు ఆచారయుక్తమైన ఆలయాల్లో మూలవిరాట్టుగా, అటు గ్రామదేవతగానూ మానసాదేవి విశేషంగా పూజలందు కుంటున్నది. ఆ తల్లిని అందరం భక్తిశ్రద్ధలతో ఆరాధిద్దాం.

# మురికి వాడల అభివృద్ధి ప్రభుత్వ బాధ్యత



తమకు చెందినదగా ఉందని అంటున్న విశయం తన దృష్టికి వచ్చిందని వారి స్థల విషయాన్ని పరిశీల చేపట్టి అటువంటి వారికీ టి.డి.ఆర్ అందిస్తామని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతల అబివృద్దికి వైసీపీ ఫ్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తుందని అందులో బాగంగా విశాఖ లో 740 మురికి వాడలను గుర్తించడం జరిగిందన్నారు. ఆయా మురికి వాడల్లో పర్యటించామని వారి దుర్భర జీవితాలను కళ్లారా చేసామని వారికీ దుర్భర జీవితాలనుండి విముక్తి కల్పించేందుకు కార్పొరేషన్ ఎన్నికలైన రోజుల వ్యవథిలోనే మురికీ వాడ ల అబివృద్దికి శ్రీకారం చుట్టామన్నారు . మురికి వాడల్లో జీవనం సాగిస్తున్న వారికి మెరుగైన వితం కల్పించడమే లక్షంగా ఈరోజు వెనుక బడిన కులానికి చెందిన మహిలకు ముక్యమంత్రి వైఎస్ .జగన్ మోహన్ రెడ్డి మేయర్ స్థానం కల్పించటం జరిగిందన్నారు. ప్రస్తుతం జీవీఎంసీ లో ఆర్థిక ఇబ్బందులు వున్నాయని అయిన కార్పొరేట్ సామాజిక సభ్యుల సహకారంతో ముందుకెళ్తామని పెర్కొన్నారు. జీవీఎంసీ కి సంబందించి 98 వార్డుల్లో ప్రతిపక్షం , మిత్ర పక్షం అనే తేడా లేకుండా అబివృద్ధి పనులు జరిగేలా చూస్తామని అన్నారు.

కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ -5 కమిషనర్ పి.సింహచలం , ఏ .ఈ గుప్తా, వైసీపీ 51 వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ , 50 వ వార్డు కార్పోరేటర్ వావిల పల్లి ప్రసాద్ , ప్రగతి షీలా మహిళా అద్యక్షురాలు లక్ష్మీ తదితరులు పాల్గున్నారు ..




# రైతు భరోసా కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యం

తాడేపల్లిగూడెం : రైతు భరోసా కేంద్రాలను బలోపేతం చేయటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని వర్సిటీ ఉపకులపతి డాక్టర్ టి.జానకిరామ్ సూచించారు. గూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో భీమడోలు మండల పరిధిలోని గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు ఉద్యాన పంటల సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి జానకిరామ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఉద్యాన పంటల హబ్‌గా చెప్పవచ్చన్నారు. పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇబ్బందిపడుతున్న రైతుల సమాచారాన్ని తెలియజేస్తే ఆయా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు సహకరిస్తామని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి ఈ వర్సిటీ 24 గంటలు అందుబాటులో ఉంటుందని వివరించారు.

# ఆదిత్యుని కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు

అరసవల్లి : అరసవల్లిలో ఈనెల 19 నుంచి 27వ తేదీ వరకు ఆదిత్యుని వార్షిక కల్యాణ మహోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఈవో సూర్యప్రకాష్ తెలిపారు. 19న చైత్రశుద్ధ సప్తమి సాయంత్రం 6 గంటలకు ధ్వజారోహణం, 22న సుగంధద్రవ్య మర్ధన, 23న వెండి అశ్వవాహనంపై తిరువీధి, రాత్రి ఉషాపద్మినీఛాయా సమేత సూర్య నారాయణస్వామి ఉత్సవమూర్తులకు వార్షిక కల్యాణం, 24న స్థాలీపాక హోమాదులు, 25న వేదపండితుల సత్కారం, 26న సింహ వాహనంపై తిరువీధి, 27న సుమంగళి అర్చన, పుష్పయాగ మహోత్సవం కార్య క్రమాలు జరగనున్నట్లు వారు వివరించారు.

# సమస్యల పరిష్కారానికే సమగ్ర భూసర్వే

పోలాకి : కొన్నేళ్లుగా రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగించడానికి ప్రభుత్వం నూతన చట్టం రూపొం దించిందని డిప్యూటీ కలెక్టర్ సీతారామమూర్తి పేర్కొన్నారు. పోలాకిలో ఏర్పాటైన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూసర్వేతో భూలావాదేవీలు త్వరితగతిన సాగడం, శాశ్వత హక్కు పత్రం అందజేత, పాత భూదస్త్రాలను అనుసంధానించడం, సమగ్ర భూసర్వే చేపట్టినట్లు తెలిపారు. ఇందుకు మండలంలోని ఎస్ఎల్ పురం ఎంపిక చేశామన్నారు.

అభ్యంతరాల పరిష్కారానికి సంచార బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పథకం వివరాలు సిబ్బంది సమగ్రంగా తెలుసుకోవాలన్నారు.

## కవి సమయం

### మర్రిచెట్టు

ఊడలు నాటే మర్రిచెట్టులా!
ఎంతో ఘన చరిత్రగలది
కాంగ్రెస్‌పార్టీ
మహావృక్షంలా - వృక్షరాజు ఐ ఉంది
ఈ వృక్ష రాజుకు - చాపక్రింద నీరులా చేరి
అనతికాలంలో ప్రాంతీయ పార్టీలుగా వెలసిల్లే
రెండు నాలుకలతో మాట్లాడే నాగుపాములు
వాడి మీద, వీడు
వీడు మీద వాడు చాడీలు చెప్పుకొనే
దీపావళి టపాస్‌కాయలు
ఒక్కొక్క రాష్ట్రానికి
ఒక్కొక్క కళియుగరావణాసుడు గానో!
నరకాసురుడుగానో! తయారై
కాంగ్రెస్ ప్రగతిని - సుస్థిర స్థానాన్ని
భూస్థాపితం చెయ్యాలని చూస్తున్న
చీడపురుగులు
రాష్ట్రాన్ని - రంపపు కోతకోసి
మధ్య తరగతి కుటుంబీకులను
పీడించే - చండాలులు
వీరి మాటలు - చేష్టలు
విన్నా - కన్నా - చెడుగ ప్రవర్తించినా!
ప్రజాభిష్టంపై - భూస్థాపితం తధ్యం
ఈ సంక్షోభానికి కారకులెవ్వరు?
ఆ వెన్నుపోటు దారులెవ్వరు?
ఈ మధ్య తరగతి కుటుంబీకులను
ఆదుకున్న దెవ్వరు?
నువ్వేగదా! మర్రివిత్తువై ఇంతింతై
అంతై మర్రిచెట్టువై
నీ ఊడలు పెకిలించే నరకాసురులను
పధజర్పిన నాడే - నీ స్థానం - సుస్థిరం

...రచయిత
యల్.సిద్ధా

## పంచాంగం

మాసం : ఛైత్ర; తిథి : పంచమి సా.4.34; మృగశిర రా.10.55; వర్జ్యము లేదు.

శనివారం 17 -04 -2021

**మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. ఉద్యోగరీత్యా దూర ప్రయాణాలు చేయవలసివస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొం టారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది.

**వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ప్రము ఖులతో పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి. మిత్రులతో కలిసి షాపింగ్ చేస్తారు.

**మిధునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. బ్యాంకు రుణాలు తీర్చడంతో పాటు కొంత రుణం తీసుకుంటారు. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది

**కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోస పోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

**సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయా ణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు.

**కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నవ యిలు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

**వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

**ధనుస్సు** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మకరం** : ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సాను కూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

**కుంభం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరా స్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. మీ ఏమరుపాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చు కుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారు లను ఆకట్టు కుంటారు.

**మీనం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. ఇసుక, భవన నిర్మాణ కాంట్రాక్టర్లకు ఆటుపోట్లు తప్పవు.

# లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!



## సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోదై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంత్తాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణుచిత్తుడు బాధపడుతుంటే.. రంగనాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. గంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ది చెందింది.

దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

# దళితవాడలపై దాడులకు తెగబడిన కుల ఉన్మాదులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్



విశాఖపట్నం : రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగి పోతున్నాయని, రక్షించాల్సిన ప్రభుత్వాలు ధృతరాష్ట్ర పాత్ర పోషిస్తున్నాయని విశాఖ జిల్లా దళిత సంఘాల ఐక్యవేదిక మండిపడింది. శుక్రవారం విశాఖ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తాజాగా శ్రీకాకుళం జిల్లాలో జరిగిన దళితవాడాలపై దాడి బాధితు లతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో కన్వీనర్ బూసివెంకట రావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా గురువాం, ఆడపాక గ్రామాల్లో దళిత వాడలపై దాడులకు తెగబడిన కుల ఉన్మాదులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దళిత ఐక్యవేదిక కో-కన్వీనర్ కొత్తపల్లి వెంకట రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు దళితులకు చేసే న్యాయం ఇదేనా ఘాటుగా ప్రశ్నించారు. బాధితులు బొత్స మోహనరావు, కుప్పిలి భాస్కర రావు,దాలప్పడు మాట్లాడుతూ అధికార పార్టీ మద్దతు దారులే ఈ దాడికి కారణమన్నారు, చిన్న గొడవను ఆసరాగా చేసుకుని ఆడవారిని సైతం దుస్తులు చింపి హింసించారన్నారు. రెల్లి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పాపారావు, యేసులు మాట్లాడుతూ నిందితులను ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు.దళితసంఘాల ఐక్యవేదిక ప్రతినిధి ఈతలపాక సుజాత మాట్లాడుతూ దాడులు జరిగి వారం రోజులైనా ఇప్పటివరకూ ఒక్కరినీ అరెస్టు చెయ్యకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.అధికార పార్టీ పెద్దలు దోషులకు అండగా నిలుస్తూ పోలీసులకు అడ్డంకిగా మారారని ఆరోపించారు. వెంటనే దోషులను అరెస్ట్ చేసి దళితులపై ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని సుజాత డిమాండ్ చేశారు. విశాఖ రేంజ్ డీఐజి కి వినతి పత్రం సమర్పించినట్లు నాయకులు తెలిపారు.

ఈ సమావేశంలో శ్రీకాకుళం దళిత సంఘాల నాయ కులు ఎడ్ల గోపి,పోలరావు, విశాఖ జిల్లా దళితసంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు సోదదాసు సుధాకర్, బంటు కృష్ణారావు, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా నిర్మూలనపై సమీక్షా సమావేశం

## ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలి : అమాన్ శర్మ

యానాం : యానాం నియోజకవర్గంలో రోజురోజుకీ కరోనా వైరస్ కేసుల పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని పరిపాలనాధికారి అమాన్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కరోనా వైరస్ నియంత్రణకు సంబంధించి యానాం నియోజకవర్గంలో మరింత పటిష్టం చర్యలు తీసుకునేందుకు అధికారులతో మాట్లాడారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ప్రజలకు ప్రస్తుత పరిస్థితిని వివరించి, ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. కోవిడ్ నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించి పరిస్థితిని అదుపు చేయాలని వెల్లడించారు.అంతేకాకుండా హెూమ్ క్వారైంటేన్ లో ఉన్న కరోనా బాదితులు బయట తిరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యానాం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది రెండు బృందాలు గా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో కరోనా వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారని, కనీసం రోజుకి 500 కరోనా వైద్య పరీక్షలు నిర్వహించాలని, కరోనా టీకా వేయించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురైతే 0884 - 2321424 ఎమర్జెన్సీ ఫోన్ సంప్రదించి సహాయం పొందాలన్నారు.

ఈ సమావేశంలో....

ఎస్పి రాజశంకర్ వేల్లట్, మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ, ఆరోగ్య శాఖ డిడి కాశీ సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ జయచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

## పరవాడ సిఐ ఉమామహేశ్వరరావు



పరవాడ : దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని పరవాడ సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారము అయన విజయభాను ప్రతినిదితో మాట్లడుతూ వేసవికాలం వచ్చింది అంటే చాలా మంది మేడపైన బయట పడుకోవడము, ఇళ్ళుకు తాళాలు వేయకుండా పడుకోవడము వలన చోరీలు జరిగే అవకాశము ఏక్కువుగా ఉంది అని అన్నారు. ప్రజలు చోరీలుకు అవకాశము ఇవ్వకుండా తమతమ ఇళ్ళు వద్ద తగు జాగ్రత్తులు తీసుకోవాలనీ కోరారు. సాద్యమైనంత వరుకు విలువైన వస్తువులు ఇంట్లోనే భద్రపరుచుకొని తాళం వేసుకోవాలనీ, అలాగే ఇంట్లోనే ఒకరైనా తప్పకుండా ఉండాలి అని అన్నారు. ఇంటిభద్రత విషయములో నిర్లక్ష్యమం వద్దు అని సూచించారు. గ్రామాల్లోని, ప్రదాన కూడలిలోని, దేవాలయాల్లోని, శూక్ల ప్రార్దనా మందిరాల వద్ద సిసి కెమారాలు ఏర్పాటు చేసుకోవాలనీ సూచించారు. ఇప్పటికే పోలీసుశాఖ వారు కోన్ని ప్రదాన కూడలి వద్ద సిసి కెమోరాలు ఏర్పాటు చేశామన్నారు. సిసికెమోరాలు గురించి దొంగతనాలు పట్ల ఇటీవలే స్దానికంగా అపార్టుమెంట్స్ లో గల ప్రజలుకు అవగాహన కల్పించామన్నారు. అపార్టుమెంట్స్ లో గల ప్రజలు సిసికెమోరులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.

సిసికెమోరాలు ఏర్పాటు ద్వారా నేరాలు అదుపుకు ఎంతగానో తొడ్పడుతాయనీ, ప్రజలు అందరూ సహకరించాలనీ ఈ సందర్భంగా సిఐ ఉమామహేశ్వరరావు కోరారు.

### కుంభ రవిబాబు ప్రభుత్వానికి పెట్టుకున్న మైనింగ్ అనుమతి, దరఖాస్తులు అన్ని వెనకకు తీసుకొని

# ఆదివాసీ ప్రాంతాల్లో పర్యటించాలి : ఆదివాసి జేఏసీ



పాడేరు : రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన కుంభా రవిబాబు ఇప్పటి వరకు అనేక మైనటువంటి మైనింగ్ అనుమతులు కోసం రాష్ట్రంలో ఇప్పటి వరకు, అధికారంలో ఉన్న అన్ని పార్టీలతో అంటకాగుతూ వచ్చినటువంటి కుంభ రవి బాబు, అనంతగిరి ఆదివాసి ప్రాంతంలో తాను పెట్టుకున్నట్టు వంటి అన్ని మైనింగ్ దరఖాస్తులను, వెనక్కి తీసుకోవాలి. ఆది వాసీ ప్రాంతంలో స్థానిక ఆదివాసులు బాక్సైట్ వ్యతిరేకిస్తూ ఆది వాసులు అంత ఉద్యమాలు చేస్తుంటే మైనింగ్ వ్యవహారాలకు కొమ్ము కాస్తు న్నటువంటి, కుంభ రవి బాబు ఈ ప్రాంతంలో పర్యటిస్తున్న పరిస్థితులు వచ్చినప్పుడు ఆ మైనింగ్ దరఖాస్తులనీ కూడా వెనక్కి తీసుకోవాలి. అంతేకాకుండా ఎస్టీ కమిషన్ చైర్మన్ హెూదాలో ఆదివాసీ ప్రాంతాల హక్కులకు, మైనింగ్ గాని మిగతా ఏ విధమైన హక్కులను భంగం కలిగిస్తే, హక్కులను భంగం కలిగించే పరిస్థితులు వచ్చినట్లయితే, ఈ ఆదివాసి ప్రాంత ప్రజా ప్రతినిధులే దానికి సంపూర్ణ బాధ్యత వహించాలి. రేపు జరుగుతున్నటువంటి సన్మాన సభను కూడా మేము ఈ విధంగానే చూస్తాము. హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న కుంభా రవిబాబు కు ఇది ప్రోత్స హించే ఇటువంటి పద్ధతుల్లోనే ఈ సన్మాన సభ నిర్వహిస్తున్నారు. ఇది నూటికి నూరుశాతం నిజం కనుక దీనికి వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది .ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, జేఏసీ సలహాదారులు సోనియా గంగ రాజు, కో-కన్వీనర్ కూడా రాధాకృష్ణ, జవ్వాది సూర్యనారాయణ ఆదివాసి జేఏసి లీగల్ అడ్వైజర్ ప్రసాద్ నాయుడు . బోంజునాయుడు, సుమన్, మాధవ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# 1500 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం



పులుపు ధ్వంసం చేస్తున్న దృశ్యం

***గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు***

గొలుగొండ : గొలుగొండ మండలం అనంత సాగరం గ్రామ సమీపంలో సారా తయారీ స్థావరాలపై శుక్రవారం దాడునిర్వహించామని గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి నాటు సారా తయారీకి సిద్ధం చేసిన 1500 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పలు పర్యాయాలు ఆ గ్రామంలో దాడులు నిర్వహించి నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించి పలువురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.

# భూముల రీ సర్వే పై శిక్షణ




అచ్యుతాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే పై స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం డివిజన్ స్థాయిలో విఆర్ఒ, గ్రామ సర్వేయర్ల, పంచాయితీ కార్యదర్శిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ శిక్షణ తరగతులను ఆర్డిఒ సీతారామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రమీలా గాంధీ, ఎస్డిసి రంగయ్య హజరై ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

### వేలం పద్ధతిలో విఎంఆర్డిఏ ప్లాట్స్ మరియు ఆడ్ బిట్స్ లను అమ్మేందుకు

# కొనుగోలుదారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం!

**- మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు, ఐఏఎస్**

వి.ఎం.ఆర్.డి.ఏ : విఎంఆర్డిఏ ఆధీనంలో గల ఫార్చ్యున్ హిల్స్ లేఔట్ (దాకమర్రి గ్రామం) వద్ద ఉన్న MIG మరియు HIG కేటగిరీలలో 30 ప్లాట్లను వేలం పద్ధతిలో అమ్మకానికి ఉన్నట్టు మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు I.A.S, తెలియజేశారు.

అదేవిధంగా...

వివిధ లేఔట్లలో గల 12 ఆడ్ బిట్స్ లను వేలంపద్ధతిలో అమ్మేందుకు సిద్ధంగా ఉన్నాయని, ఆసక్తి గల కొనుగోలుదారులు ఈ నెల 19.04.2021 నుంచి 04.05.2021 లోపు www.vmrda.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.

గమనిక: అప్లికేషన్ మరియు పూర్తి వివరాలు వెబ్ సైట్ నందు కలవనితెలియజేశారు.

# మధురవాడ పి.హెచ్.సిలో సిఐడీ తనిఖీలు



మధురవాడ: జీవీఎంసీ జోన్-2 పరిధిలో మధురవాడ ప్రైమరీ హెల్త్ సెంటర్ (పీ.హెచ్.సి)లో శుక్రవారం సీఐడి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రిలో వైద్య పరికరాల నిర్వహణ భాధ్యతలు నిర్వహించిన టీబీయస్ సంస్థ పై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో సిఐడి అధికారుల కొద్దిరోజులుగా విశాఖ జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపడుతున్నారు. అందులో భాగంగా 4రోజుల కిందట ఆంధ్ర మెడికల్ కళాశాల పరిధిలో బోధన ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించారు. తాజాగా మధురవాడ పరిధిలోని ఈ పి.హెచ్.సి.తో పాటు ఆనందపురం,భీమిలి, పద్మనాభం తదితర ప్రాంతాల్లో ఏక కాలంలో తనఖీలు చేపట్టారు. టి.బి.ఎస్.సంస్థ కాంట్రాక్టు కాలం లో చేపట్టిన. పనులు పై వివరాలు వైద్య అధికారిని డా,అశ్విని శైలజను అడిగి తెలుసుకోవడం తోపాటు అందుకు సంబంధించిన పత్రాలను సిఐడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

అలాగే మరమ్మతులు చేయకుండానే చేసినట్లు సీఎం డాష్ బోర్డ్ లో పొందుపరిచారా?.. వంటి విషయాలను ఆసుపత్రుల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భీమిలి నియోజకవర్గం పరిధిలోజరుగుతున్న సి.ఐ.డి తనిఖీలకు సంబంధించి వివరాలను వెల్లడించేందుకు అధికారులు ఇష్టపడలేదు. ఈ తనిఖీలలో సి.ఐ.డి ఇన్స్పెక్టర్లు ప్రభాకర్ వెంకటరమణ మూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జీవన ప్రయాణంలో సరికొత్త టీవీసీ

విశాఖపట్నం : వేగంగా సాగిపోతున్న యాంత్రికమైన జీవితంలో చిన్న చిన్న ఆనందాలు వస్తుంటాయని, అలాంటప్పుడు మన షెడ్యూల్స్ కూడా మిస్ అవుతాయని ఈ అంశాలను తెలిపేలా - బ్రూక్బండ్ తాజ్మహల్ నూతన టీవీసీ తీసుకు వచ్చిందని నిర్వాహకులు చెప్పారు. మిస్ అయిన క్షణాలను తాజ్ మహల్ టీ ఇప్పుడు అందిపుచ్చుకోమని చెప్తోందని, దీని కోసం ఒక యాడ్ ని కూడా రూపొందించిందన్నారు. పుర్బత్ వాలి ధాయ్ పేరుతో ఉ 4న్న ఈ యాడ్ జీవితం చాలా హడావుడిగా మారినప్పుడు పాజ్ బటన్ ను నొక్కమని మనకు గుర్తు చేస్తుందన్నారు. తాజ్ మహల్ టీవీసీలో ప్రఖ్యాత శాస్త్రీయ గాయకురాలు నిరాళి కార్తీక్ నటించినట్టు చెప్పారు.

# ప్రభుత్వరంగాన్ని రక్షించుకుందాం

## అరుణోదయ సంస్కృతిక సమాఖ్య, తెలుగు రాష్ట్రాల అధ్యక్షురాలు విమలక్క




విశాఖపట్నం : కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను ఉదృతం చేస్తుంది. అదే ఉదృతంతో ప్రజా పోరాటాలు ద్వారా ప్రభుత్వరంగ పరిశ్రమలను కాపాడుకోగలమని అరుణోదయ సంస్కృతిక సమాఖ్య, తెలుగు రాష్ట్రాల అధ్యక్షురాలు విమలక్క అన్నారు. స్టీల్ ప్లాంట్, ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణ కోసం. జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను విమలక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశ ఆర్థికవ్యవస్థకు వెన్నుముకగా వున్న ప్రభుత్వరంగ పరిశ్రమలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. అందులో భాగంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో సాధించుకున్న స్టీల్ ప్లాంటు ప్రైవేటుపరం చేయడం లేదా మూతవేయడం కాని నిసిగ్గుగా ప్రకటించింది. ఇప్పటికే రైల్వే, డిఎస్ఎన్ఎల్, పోర్టు, ఎయిండియా, ఆయిల్ పరిశ్రమలు, బ్యాంకులు, ఎల్.ఎ.సి.. రక్షణరంగం కూడా ప్రైవేటుపరం చేయడానికి పూనుకుందన్నారు. మోడీ అనుసరిస్తున్న ఈ విధానాలు వలన అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ కంపెనీలు మినహా మిగిలిన అన్ని తరగతుల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే గత నవంబరు 26 నుంచి ఢిల్లీలో రైతులు లక్షలాది మంది రోడ్డుపై బెటాయించి ఆందోళన చేస్తున్నారని అన్నారు. విశాఖలో స్టీల్ ప్లాంట్, ప్రభుత్వరంగ పరిరక్షణ కోసం ఫిబ్రవరి 12తేది నుండి రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయని జీవియంసి గాంధీ విగ్రహం వద్ద గత 15 రోజుల నుంచి దీక్షలు జరుగుతున్నాయని ఈరోజు దీక్షలో పాల్గొన్న అక్కయ్యపాలెం బిల్డింగ్, క్యాటరింగ్ కార్మికులకు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ వ్యతిరేకంగా తన బృందంతో ఒక పాట, ఒక కావ్యాన్ని పాడారు. ఎపి రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరంజనీయులు, ఎఐఎఫ్ఎయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ ఛైర్మన్ పదాల రమణ, సిఐటియు నగర అధ్యక్షులు ఆర్కెఎస్వి కుమార్ పాల్గొన్నారు. శుక్రవారం దీక్షా శిబిరంలో సిఐటియు అక్కయ్యపాలెం జోన్ అధ్యక్షులు ఆర్పి రాజు, నాయకులు కెఎస్ కుమార్, సి.హెచ్. త్రినాధరావు, గౌరీష్, ఐద్వా నాయకురాలు ఆర్ఎన్. మాధవి తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షలకు మద్దతుగా విద్యార్థి, యువజన సంఘాలు (ఎస్ఎఫ్ఎస్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎ, డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మద్దిలపాలెం నుండి విద్యార్థులు భారీ ప్రదర్శన దీక్షా శిబిరం వద్ద చేరుకుని అనంతరం సభ జరిగింది. ఈ సభలో ముఖ్యవక్తగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు, ఎస్ఎఫ్ఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ. అశోక్, పిడిఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి ఎస్. సురేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణీంద్ర, ఎస్ఎఫ్ఎస్ఐ నగర్ అధ్యక్ష కార్యదర్శులు పి. కుసుమ, ఎల్.జె. నాయుడు, రాష్ట్ర సహాయ కార్యదర్శి పావని, డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి. కృష్ణరావు, నగర కార్యదర్శి యు.ఎస్.ఎన్.రాజు ప్రసం గించారు. గతంలో విద్యార్థులు పోరాడి స్టీల్ ప్లాంట్ను సాధించుకున్నారు. అలాగే ఒకప్పుడు ప్రైవేట్ బస్సులు ఉంటే వాటిని ప్రభుత్వం వరం చేయడంలో విద్యార్థుల పోరాటం కీలకం. ఇప్పుడు అటువంటి పాత్ర విద్యార్థులు తీసుకోవాలని నరసింగరావు పిలుపునిచ్చారు.

### ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కోరుతూ

# విద్యార్థి యవజన సంఘాలు మార్చ్




విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ విధానాలను ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎ స్ఎఫ్ ,పిడిఎస్ఓ ల అద్వర్యంలో స్థానిక మద్దిలపాలెం సెంటర్ నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు మార్చ్ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు డివైఎఫ్ఐ నగర కార్యదర్శి యుఎస్ఎన్ రాజు అద్యక్షత వహించగా విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ చైర్మన్ సి.హెచ్. నరసింగరావు ప్రధాన ఉపన్యాసం చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి అంబాని, అదానిల సేవలో నిమగ్నమై దేశ ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేస్తుందని అన్నారు.32 మంది ప్రాణాల త్యాగంతో సాధించుకున్న ప్లాంట్ ను ప్రవేటు వారికి కట్టబెడతాననటం దుర్మార్గం అన్నారు. ప్లాంట్ నిర్మాణం కోసం 62 గ్రామాల ప్రజానీకం 22 వేల ఎకరాల భూమిని ఇస్తే దాన్ని ఈ రోజు పెట్టుబడి దారులు మరింత సంపద పోగువేసుకోవటానికి ఇచ్చేయాలనుకోవటం సమంజసం కాదన్నారు. బిజెపి దుర్మార్గపు పాలనను విద్యార్థులు యువకులు త్రిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ , పిడిఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ బిజెపి చేపడుతున్న ప్రవేటీకరణ విధానాలు విద్యార్థుల భవిష్యత్ పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. ఇప్పటికే పూర్తిగా ప్రవేటీకరణ దిశగా పయనిస్తున్న విద్యా వ్యవస్థ వలన గ్రామీణుల, బడుగు బలహీనుల విద్య మిద్యగా మారుతుంటే మరోవైపు ప్రభుత్వ రంగాన్ని ప్రవేటు పరం చేయటంతో ఉపాధి అవకాశాలు అందుకోలేని పరిస్థితులు ఎదురుకాబోతున్నాయి అన్న పిడుగు లాంటి పరిస్థితులు విద్యార్థుల జీవితా లను అస్థవ్యస్థం చేస్తున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.కృష్ణరావు, ఎఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఫనీంద్ర, ఎస్ ఎఫ్ఐ నగర అద్యక్ష కార్యదర్శి కుసుమ, ఎల్.జె.నాయుడు మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ జెఎసి చైర్మన్ జగ్గునాయుడు, వైస్ చైర్మన్ పడాల రమణారావు తది తరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ప్రవేటీ కరణకు వ్యతిరేకంగా నినాదాలు హెూరెత్తించారు.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం,అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావిం చారు. పూజా కార్యక్రమాలను చల్లపల్లి.ప్రసాద్ శర్మ, చిట్టెం నగేష్, చిట్టెం వాసు, కూచిభట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఏసి రమేష్ బాబు,ఆలయ సూపరింటెండెంట్ లక్ష్మణ స్వామి మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం తీర్థ, ప్రసాదములు అందజేశారు.

# ఈనెల 19,20 తేదీల్లో వాలంటీర్లకు సన్మానం



పాడేరు : పాడేరు డివిజన్ లోని పాడేరు, అరకు నియోజకవర్గం పరిధిలో సేవలందిస్తున్న వాలంటీర్లకు ఈనెల 19.20 తేదీల్లో సన్మానిస్తామని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డా వెంకటేశ్వర్ సలీజా మాల స్పష్టంచేశారు. 11 మండలాల ఎంపీడీఓలతో శుక్రవారం ఐటీడీఏ కార్యాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు వేలి నియోజకవర్గానికి ఈనెల 19వ తేదీన హుకుం పేట లోనూ పాడేరు నియోజకవర్గానికి 20 వ తేదీన చింతపల్లి డిగ్రీ కళాశాల మైదానంలో వాలంటీర్లను సన్మానిస్తామని అని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎంపిడివోలు అందరూ సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లు చేయా లని సూచించారు, ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఉత్తమ సేవలు అందిస్తున్న వాళ్లను ఎంపిక చేసి సేవ మిత్ర, సేవ రత్న, సేవ వజ్ర, అవార్డులను ప్రధానంగా చేస్తామని చెప్పారు, వాలంటీర్లను సంబంధిత నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సమావేశానికి విధిగా హాజరు కావాలన్నారు సమావేశ ప్రాంగణంలో లో మాస్క్ లు, శానిటైజర్లు నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ చిట్టి రాజు డి ఎల్ పి ఓ ఎస్ కుమార్ 11 మండలం ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్స్ కు సేవ మిత్ర, అవార్డులతో సత్కారం



భీమునిపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న వాలంటీ ర్స్ చేసున్న సేవలను గుర్తించి వాలంటిర్ల కి, సేవ,వజ్ర, సేవ రత్న, సేవ మిత్ర, అవార్డులతో సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్బంగా రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు ఆదేశాలు మేరకు జీవీఎంసీ 1వ వార్డు ఫుట్ బాల్ గ్రౌండ్, సంతపేట, బాలాజినగర్ సచివాలయంలో జీవీఎంసీ 1వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మ వతి రామునాయుడు అద్వర్యంలో వాలంటిర్ల సత్కారం చేశారు.

ఈ కార్యక్రమంలో...

పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, ఉప్పాడ నాగేశ్వరరావు, జీ.వీ.రమణ, సచివాలయం సిబ్బంది తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసుల వివరాలు సత్వరమే కంప్యూటీకరించాలి

### - విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ పి.సత్యన్నారాయణరావు



విజయనగరం : పోలీసు స్టేషన్‌లలో నమోదైన కేసుల వివరాలను ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని విజయ నగరం జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సత్యన్నారాయణ రావు పోలీసు, అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. టెక్నికల్ సర్వీసెస్ డిఐజి జి.పాలరాజు ఆదేశాలతో విజయనగరం జిల్లా పోలీసు సమావేశం మందిరంలో శుక్రవారం పోలీసు స్టేషన్ రైటర్లు, ఈకాప్స్ కంప్యూటర్ ఆపరేటర్‌లకు కేసుల వివరాలను సిసిటిఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయడం గురించి, కేసు ఫైల్స్‌ను సక్రమంగా నిర్వహించడం గురించి ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పోలీసు స్టేషన్ల రైటర్లు, ఈకాప్స్ కంప్యూటర్ ఆపరేటర్లను ఉద్దేశిస్తూ అదనపు ఎస్పీ పి.సత్యన్నా రాయణరావు మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌లలో నమోదైన కేసుల వివరాలు.. ఎఫ్.ఐ.ఆర్, అరెస్టు, చార్జిషీటు, జడ్జిమెంట్ మరియు ఇతర వివరములను, అండర్ ఇన్విస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరములను ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. రహదారి ప్రమాదాలు, ఆస్తి దొంగతనం, మహిళలపై జరిగే నేరాలు, కొట్లాట కేసుల మరియు ఇతర రకముల కేసుల వివరములును వాటికి సంబంధించిన హెడ్‌లలో అప్‌లోడ్ చేయాలన్నారు. ఎస్ఈబి కేసులు, గనుల అక్రమ రవాణాకు సంబంధించిన కేసులలో పట్టుబడిన వాహ నాలను, సక్రమమంగా భద్రపరిచి, సంబంధిత అధికారల నుండి లేదా సంబంధత కోర్టుల నుండి రిలీజ్ ఆర్డర్‌లు వచ్చిన తర్వాత వాటిని సంబంధిత వ్యక్తులకు అప్పగించాలని, అప్పటివరకు సేఫ్‌కస్టడీలో ఉంచాలన్నారు. స్పందన ఫిర్యాదులపై తక్షణమే విచారణపూర్తి చేసి వారంరోజులలోగా రిప్లైలు పంపించాలన్నారు. నమోదు ఐన కేసుల వివరాలను ఎపటికప్పుడు సిసిటిఎన్ఎస్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తేనే స్టేట్ క్రైమ్ రికార్డుబ్యూరో వివరాలకి, జిల్లా క్రైమ్ రికార్డు బ్యూరో లో వివరాలు బ్యాలన్స్ అవుతుందని, కాబట్టి కేసుల వివరాలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. డి.సి.ఆర్.బి సిఐ బి.వెంకటరావు మాట్లాడుతూ సిసిటి ఎన్ఎస్ వెబ్‌సైట్‌లో కేసుల వివరములు హెడ్‌లవారీగా అప్‌లోడ్ చేసే విధానం గురించి వివరించారు. ఎమ్.సి.ఆర్ రిపోర్టులను ప్రతినెలా 1వ తేదీనుండి 3వ తేదీలోగా జిల్లా పోలీసు కార్యాలయానికి పంపించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డి.సి.ఆర్.బి సిఐ బి.వెంకటరావు, ట్రైనీ ఎస్ఐలు, పోలీసు స్టేషను రైటర్లు, ఈకాప్స్ కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కరోనా వైరస్ పొంచి ఉంది...తస్మాత్ జాగ్రత్త

### పరవాడలో 19 కరోనా పాజిటివ్ కేసులు

పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో కోవిడ్ పరీక్షల రిపోర్టు లలో పరవాడ గ్రామానికి చెందిన 19మందికి కరోనా పాజిటివ్ వచ్చినదని ఆసుపత్రి వర్గాలు తెలిపారు... కావున పరవాడ గ్రామ ప్రజలందరూ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఖచ్చితంగా మాస్క్ ధరించాలని,భౌతిక దూరం పాటించాలని కరోనా విస్తరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదికార్లు తెలిపారు.దీనికి సంభందించి పరవాడ పోలీసువారు ఉన్నత అధికారులు అదేశాలు మేరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.

మాస్కు లేకుండా ఎవరైనా ప్రయాణిస్తే అపరాద రుసుము చెల్లిస్తున్నారు.

అత్యవసరము అయితే తప్ప ఇంట్లోనుండి బయటికి రాకూడదు అని తెలియజేశారు.

# కొడుకును ఇతరుల సహకారంతో హత్య చేసిన తల్లిదండ్రులు

### - విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐపిఎస్




విజయనగరం : గత నెల 18న నెల్లిమర్ల మండలం మల్యాడ పంచాయతీ మధుర వెంకటన్నపాలెం గ్రామం జగ్గునాయుడు చెరువులో 24 సం.ల వయస్సు కలిగిన గుర్తు తెలియని పురుషుని శవం తాళ్ళుతో కట్టి లభించగా, గ్రామ పరిపాలనాధికారి ఇచ్చిన

ఫిర్యాదు మేరకు నెలిమర్ల పోలీసులు క్రైం నంబరు 84/2021 సెక్షన్స్ 302, 201, 120 (బి) ఆర్/డబ్ల్యు 34 ఐపిసిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు. అప్పటి నుండి నెల్లిమర్ల పోలీసులు గుర్తు తెలియని పురుషుని శవంను గుర్తించేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు సాగించి, మృతి చెందిన వ్యక్తిని గుర్ల మండలం పున్నపురెడ్డిపేట గ్రామానికి చెందిన పున్నపురెడ్డి ప్రసాద్ (24 సం.లు)గా గుర్తించి, హత్యకు గల కారణాలను అన్వేషించడం మొదలు పెట్టారు. పున్నపురెడ్డిపేటకు చెందిన పున్నపురెడ్డి సీతమ్మ, సత్యం దంపతులకు పిల్లలు లేనందున వారి తమ్ముడు కుర్రాడైన పున్నపురెడ్డి ప్రసాద్‌ను పెంచుకోవడం జరిగింది. తరువాత వారికి సంతానంగా ఒక కుమారుడు కలగడంతో ప్రసాద్‌ను నిర్లక్ష్యం చేస్తూ, ఎటువంటి విద్యాభ్యాసం చేయకుండా వ్యవసాయ పనులకు వినియోగిస్తూ, స్వంత కుమారుడిని డిగ్రీ చదివించారు.

ఇదే క్రమంలో పున్నపురెడ్డి సీతమ్మ అదే గ్రామానికి చెందిన పున్నపురెడ్డి రామారావుతో వివాహేతర సంబంధం కలిగి ఉండడం, సదరు విషయం పున్నపురెడ్డి ప్రసాద్‌కు తెలిసి రామారావు, సీతమ్మను తరుచూ ప్రశ్నించేవాడు. తమ వివాహేతర సంబంధానికి ప్రసాద్ అడ్డుగా ఉన్నాడని భావించిన పున్నపురెడ్డి రామారావు, సీతమ్మలు ప్రసాద్‌ను ఎలాగైనా అడ్డు తొలగించు కోవాలని భావించి, ఒక పథకం ప్రకారం హత్య చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సీతమ్మ తన భర్త అయిన పున్నపురెడ్డి సత్యంతో తన స్వంత కుమారుడికి రావాల్సిన ఆస్తిలో సగ భాగంను పెంచిన కొడుకు ప్రసాద్‌కు ఇవ్వాల్సి వస్తుందని, అందుకు ప్రసాద్‌ను అడ్డు తొలగించుకోవడమే మంచిదని చెప్పేది. ప్రసాద్ లేకుండా ఉంటే ఆస్తి మొత్తం తమ సొంత కుమారుడికే దక్కుతుందని నమ్మబలికి, ఆశ కల్పించింది. ప్రసాద్‌ను హత్య చేసేందుకు పథకం రూపొందించి, హత్య చేసేందుకు సహాయపడేందుకుగాను మేనల్లుడైన యడ్ల రాంబాబు, సొంత కుమారుడి సహాయం కోరారు. హత్య చేసేందుకు సహాయపడినట్లయితే యడ్ల రాంబాబుకు అడ్వాన్సుగా రూ.10వేలు ఇవ్వడం, హత్య తరువాత మరో రూ.10వేలు ఇవ్వడానికి, అదే విధంగా 0.35 సెంట్లు భూమిని కూడా ఇచ్చేందుకు అంగీకారం కుదుర్చుకున్నారు. అవకాశం కొరకు వేచి చూస్తున్న వీరికి, పున్నపురెడ్డి ప్రసాద్ గత నెల 16న చీపురుపల్లి శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరకు వెళ్ళి, తిరిగి రాత్రి సమయంలో మద్యం మత్తులో వచ్చి పశువుల కల్లంలో ఉన్నట్లుగా గుర్తించారు. దీనిని అవకాశంగా తీసుకున్న నిందితులు పున్నపురెడ్డి సీతమ్మ (ఎ-1), పున్నపురెడ్డి సత్యం (ఎ-2), యడ్ల రాంబాబు (పా3), పున్నపురెడ్డి రామారావు (పా4) మరియు సీతమ్మ కుమారుడైన జువినల్ (పా5) అంతా ఒక్కటై, మద్యం మత్తులో ఉన్న ప్రసాద్‌ను కదలకుండా చేతులు పట్టుకొని వెనుకకు తాళ్లతో కట్టివేసి, ఊపిరి ఆడకుండా చేసి, ప్యాకింగులు చేసేందుకు ఉపయోగించే టేపుతో ముక్కు, నోరు, కళ్ళుతో సహా గట్టిగా బిగించి, చుట్టి వేసారు. ప్రసాద్‌ను హత్య చేసిన తరువాత శవంను మాయం చేసేందుకు యడ్ల రాంబాబు బండిపైన ప్రసాద్‌ను సీతమ్మ సహాయంతో పట్టుకొని, ఇంకొక బండిపైన సత్యం, జువినల్, మరో బండిపైన పున్నపురెడ్డి రామారావు రాత్రి సమయంలో బయలుదేరి, నెల్లిమర్ల మండలం వెంకన్నపాలెం గ్రామ పొలిమేరలో రోడ్డు ప్రక్కనగల చెరువులో పడవేసినారు. ఎవరికి ఎటువంటి అనుమానం రాకుండా పున్నపురెడ్డి ప్రసాద్ చీపురుపల్లి జాతరకు వెళ్ళి తిరిగి ఇంటికి రానట్లు, ఎప్పటికప్పుడు ప్రసాద్ ఇదే విధంగా ఎవరికీ చెప్పకుండా ఇల్లు విడిచి వెళ్ళిపోయి తిరిగి వచ్చేవాడని గ్రామస్థులను నమ్మించారు. ఈ కేసులో నిందితులు నలుగుర్ని దర్యాప్తు అధికారి అయిన టిఎస్ మంగవేణి ఏప్రిల్ 16న అరెస్టు చేసి, రిమాండు నిమిత్తం కోర్టుకు తరలిస్తున్నట్లు, మరో వ్యక్తి జువినల్ అయినందున జువినల్ బోర్డుకు పంపుతున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా హత్య చేసిన తరువాత శవాన్ని మాయం చేసేందుకు వినియోగించిన మూడు మోటారు సైకిళ్ళును, శవంను కట్టేసేందుకు ఉపయోగించిన ప్యాకింగు టేపును, యడ్ల రాంబాబు అడ్వాన్సుగా తీసుకున్న రూ. 10వేలు నగదును స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ కేసును చేధించుటలో క్రియాశీలకంగా వ్యవహరించిన విజయనగరం డిఎస్పీ పి.అనిల్, రూరల్ సిఐ టిఎస్ మంగవేణి, ఎస్ఐలు దామోదరరావు, పి.నారాయణరావు, నీలావతి, హెచ్‌సి సురేష్, కానిస్టేబుళ్ళు కె.కోటి, సూర్యలను జిల్లా ఎస్పీ బి.రాజకుమారి అభినందించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, విజయనగరం డిఎస్పీ పి.అనిల్‌కుమార్, విజయనగరం రూరల్ సిఐ టిఎస్ మంగవేణి, డిసిఆర్‌బి సిఐ బి.వెంకటరావు, ఎస్బీ సిఐ ఎన్.శ్రీనివాసరావు, ఎస్ఐలు దామోదరరావు, పి.నారాయణరావు, నీలావతి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మావోల ఆచూకీ తెలియజేయండి

### మంప ఎస్సై సన్నిబాబు




కొయ్యూరు : మావోయిస్టు పార్టీలో చేరి సంఘవిద్రోహక చర్యలకు పాల్పడుతున్నారని, వీరి ఆచూకి తెలిస్తే తెలియ జేయాలని మంప ఎస్సై సన్నిబాబు తెలిపారు. రాజేంద్రపాలెం పరిసర ప్రాంతాల్లో పోస్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీరి సమాచారం తెలిస్తే జిల్లా ఎస్పీ 9440796000, ఒఎస్డీ 9440796002, పాడేరు డిఎస్పీ 9440904232, నర్సీపట్నం ఏఎస్పీ 9440796070, చింతపల్లి ఏఎస్పీ 9440796111, విశాఖ పట్నం ఎస్‌బిఎక్స్ 94407 966093 నెంబర్లకు సంప్రదిం చాలని కోరారు. వివరాలు తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, తగిన బహుమానం అందజేస్తామన్నారు.

# పోలీసులు తప్పనిసరిగా కోవిడ్ జాగ్రత్తలు పాటించాలి

## - విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి ఎల్.కే.వి.రంగారావు, ఐ.పి.ఎస్.,

విజయనగరం : 2వ దశ కరోనా వేగంగా విస్తరిస్తున్నందున, భౌతిక దూరం, మాస్కు ధరించడం, చేతులను సేనిటైజ్ చేసుకోవడం వంటి కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి.రంగారావు, ఐ.పి.ఎస్., శుక్రవారం అన్నారు. విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పోలీసు అధికారులతో కోవిడ్ జాగ్రత్తలు పాటించడం గురించి వివరించేందుకుగాను విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి.రంగారావు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి మాట్లాడుతూ - 2వ దశ కరోనా వేగంగా విస్తరిస్తున్నదృష్ట్యా పోలీసు అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా మాస్కు ధరించాలని, ఫిర్యాదుదారులతో మాట్లాడేటప్పుడు, బహిరంగ ప్రదేశాలలో ఖచ్చితంగా భౌతిక దూరం పాటించాలని, తరుచుగా చేతులను సేనిటైజర్‌తో గాని, సబ్బుతో గాని శుభ్రం చేసుకోవాలన్నారు. 2వ దశ కరోనాకు చెందిన వైరస్ ఎక్కువసేపు గాలిలో ఉండి వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా కరోనా నియంత్రణ జాగ్రత్తలు పాటించాలన్నారు. పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు కరోనా వైరస్ సోకినట్లైయితే సహాయంకోసం పోలీసు హెల్ప్‌లైన్‌కు ఫోన్‌చేసి సహాయం పొందాలన్నారు. రానున్న 2-3 నెలలలో కరోనా వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు.

2వ దశ కరోనా 20-40 సంవత్సరాల వయస్సు మధ్యవారికి ఎక్కువగా సోకుతుందన్నారు. కోవిడ్ వేక్సిన్ వేసుకోవడం వలన ఏంటిబాడీస్ వృద్ధి చెంది కరోనా వైరస్‌ను తట్టుకొనే శక్తి ఉంటుంది. కాబట్టి, పోలీసు సిబ్బంది ప్రతిఒక్కరూ కోవిడ్ వేక్సిన్ వేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోవిడ్ వేక్సిన్ రెండె డోసులు వేసుకొన్నప్పటికీ మాస్కు, భౌతిక దూరం, సేనిటైజేషన్ వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పోలీసు సిబ్బంది, అధికారులు కోవిడ్ అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలకు కోవిడ్ జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించాలన్నారు.



గ్రామాలలో కోవిడ్ నిబంధనలు పాటిస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయాంచాలన్నారు. మార్కెట్లలో, బస్‌స్టాండ్‌లలో, ఆఫీసులలో ప్రజలు ఉద్యోగులు తప్పనిసరిగా మాస్కు ధరించడం, భౌతిక దూరం పాటించడం, చేతులను శుభ్రం చేసుకోవడం విధిగా పాటించాలన్నారు. తస్మాత్ జాగ్రత్తతో కోవిడ్ నియంత్రణ జాగ్రత్తల గురించి, రహదారి ప్రమాదాల నివారణా జాగ్రత్తలు గురించి, సైబర్ నేరాలపట్ల అవగాహన, పోలీసు అత్యవస నెంబర్లు తెలియజేసే విధంగా ప్రధాన కూడళ్ళలలో, జనసమర్థ ప్రదేశాలలో 'తస్మాత్ జాగ్రత్త' పేరుతో ఫ్లెక్సి బోర్డులను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహ కల్పించాలని పోలీసు అధికారులకు డిఐజి సూచించారు. పోలీసు స్టేషనుకు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవ ర్తించి, వారియొక్క సమస్య లను శ్రద్ధగా విని, వారి సమస్యకు పరిష్కారం చూపి భరోసా కల్పిం చాలన్నారు. గ్రామాలలో పోలీసు సిబ్బందితో, ప్రజలను భాగ స్వాములుగా చేసి వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఉపయోగకరమైన సమాచారాన్ని షేర్ చేయాలన్నారు. నేరాలు జరగకుండా ప్రజలలో అవగాహన కల్పించి నేరాలను నియంత్రించాలన్నారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకుచెందిన పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బ్రాయిలర్ కోళ్లకు గిరాకీ



ఉండ్రాజవరం : బ్రాయిలర్ కోళ్లకు గిరాకీ పెరిగింది. ఎన్నడూ లేని విధంగా రైతు ధర కిలో రూ.135 పలుకుతోంది. జనవరి నెలలో కిలో ధర రూ.85 వరకు ఉండగా... ప్రస్తుతం ఒక్కసారిగా రూ.50 వరకు పెరిగింది. ఉగాది సీజను కావడం.. కరోనా రెండో విడత వ్యాప్తి చెందడంతో వైద్యుల సూచనల మేరకు ప్రజలు పౌష్టి కాహారంగా వినియోగిస్తున్నందున బ్రాయి లర్ కోళ్లకు గిరాకీ ఏర్పడింది. వినియోగానికి తగ్గట్టు దిగుబడి లేకపోవడంతో ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. జిల్లాలో లేయర్‌తో పాటు బ్రాయిలర్ కోళ్ల పెంపకం ఎక్కువగా జరుగుతోంది. రైతు ధర పెరగడంతో మార్కెట్లో కిలో చికెన్ ధర రూ.200 పైగా పలుకుతోంది. ఉండ్రాజవరం, తణుకు, పెరవలి, తాడేపల్లి గూడెం, నిడదవోలు, కొవ్వూరు, పెనుగొండ, అత్తిలి తదితర ప్రాంతాల్లో బ్రాయిలర్ కోళ్ల పెంపకం ఎక్కువగా ఉంది. జిల్లాలో నెలకు సుమారు 1.2 లక్షలకు పైగా బ్రాయిలర్ కోళ్లను ఉత్పత్తి చేస్తున్నారు. ప్రస్తుతం కోళ్ల అందు బాటులో ఉన్న రైతులకు లాభదాయకంగా ఉంది. పెట్టుబడి ఇలా.. బ్రాయిలర్ కోడిపిల్ల ధర ఇటీవల భారీగా పెరిగింది. పిల్ల ధర రూ.36 నుంచి ప్రస్తుతం రూ.56లకు చేరింది. అలాగే లేయర్ కోడిపిల్ల ధర రూ.39 నుంచి రూ. 43లకు చేరింది. బ్రాయిలర్ కోడి 50 రోజుల వ్యవధిలో 4 కిలోల మేత తింటుంది. తద్వారా రెండు కిలోల దిగుబడి వస్తుంది. కోళ్ల దాణా క్వింటాలు ధర రూ.36 వేలుగా ఉంది. షెడ్ల అద్దె రూ.3 వేలు పలుకుతుంది. దాణాగా మొక్క జొన్న, తవుడు, చేపలు వినియోగిస్తున్నారు. 50 రోజుల్లో బ్రాయిలర్ కోడి పెంపకానికి రూ.80 వరకు పెట్టుబడి అవుతుంది.ఉగాది ఉత్సవాలు, కరోనా రెండో విడత ప్రభావంతో బ్రాయిలర్ కోళ్ల విని యోగం బాగా పెరిగింది.

## ఈనెల 18న విశాఖ ఆర్కె బీచ్ వద్ద జరుగు రైతు, కార్మిక సంఖారావం సభను

# జయప్రదం చేయాలని ఉత్తరాంధ్ర ప్రజానీకానికి పిలుపు..




విశాఖపట్నం : విశాఖ ఆర్కేబీచ్‌లో ఏప్రిల్ 18న సా॥ 4 గం॥లకు జరిగే రైతాంగ, కార్మిక శంఖారావ సభ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక పోరాటంలో ఒక ఉజ్వల ఘట్టం కాబోతున్నది. మధ్యాహ్నం 3గంటలకు పార్క్ హోటల్ జంక్షన్ నుండి ర్యాలీ వుంటుంది. ఈ సభలో ఢిల్లీ చుట్టూ రాష్ట్రాల్లో జరుగుతున్న అఖిలభారత రైతునాయకులు పాల్గొని విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేక పోరాటానికి మద్దతు తెలియజేస్తారు. వీరు కేంద్ర ప్రభుత్వంతో రైతాంగ చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ముందుపీఠిన వున్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చలో పాల్గొన్న అగ్రనాయకులు విశాఖ వస్తున్నారు. వారిలో రాకేష్‌సింగ్ టికాయత్ (బికెయు జాతీయ నాయకులు), ఆశోక్ ధావలె (ఎఐకెఎస్ జాతీయ నాయకులు), బల్‌కరన్ సింగ్ (ఆలిండియా కిసాన్ సభ జాతీయ నాయకులు), బి.వెంకట్ (ఎఐఎడబ్ల్యుయు జాతీయ ప్రధాన కార్యదర్శి), ధరమ్‌పాల్ సింగ్ (సంయుక్త కిసాన్ మోర్చ జాతీయ నాయకులు). ఆంధ్రప్రదేశ్ రైతు, వ్యవసాయ కార్మిక, కౌలుదారీ సంఘాల నాయకులు, వడ్డే శోభనాద్రాశ్వరరావు (ఎపి రైతుసంఘం సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్), కేశవరావు, దడాల సుబ్బారావు, రావుల వెంకయ్య, జమలయ్యతో సహా అనేక మంది రాష్ట్ర రైతు నాయకులు విశాఖ వస్తున్నారు. అఖిల భారత రైతు నాయకులు విశాఖ స్టీల్ ఉద్యమానికి స్వయంగా మద్దతు తెలిపేందుకు రావడం మనకెంతో గర్వకారణం.

వ్యవసాయరంగంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల చట్టాల వల్ల రైతుల పంటలకు ఇప్పుడున్న కనీస మద్దతు ధర కూడా లేకుండా పోతుంది. మార్కెట్లు, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు మూసివేస్తారు. వ్యవసాయం మొత్తం కార్పొరేట్ కంపెనీల వశమవుతుంది. ప్రజలకు ఆహారభద్రత లేకుండా పోతుంది. దేశంలోని 500 రైతు సంఘాల ఏకమై ఈ చట్టాల రద్దు కోసం పోరాడుతున్నాయి. రైతు ఉద్యమాన్ని అణచడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నం చేస్తోంది. రైతులను విదేశీ ఏజెంట్లు, తీవ్రవాదులని ముద్రవేసే ప్రయత్నం చేసింది. అవేవీ ప్రజలు నమ్మలేదు. దీక్షా శిబిరాల చుట్టూ ముళ్ళ కంచెలు వేయడం, గోడలు నిర్మించడం, కందకాలు తవ్వించడం, మేకులు కొట్టించడం, మంచినీరు, విద్యుత్ సరఫరా నిలిపివేయడం, టెలిఫోన్, ఇంటర్‌నెట్ కనెక్షన్‌లు తీసివేయడం, ఆర్ఎస్ఎస్, బిజెపి గ్యాంగులను ఉసిగొల్పడం వంటి దుశ్చర్యలకు మోడీ ప్రభుత్వం పాల్పడింది. అయినా రైతు ఉద్యమం సడలలేదు. మరింత ఊపందుకుంది. రైతాంగ పోరాటం యావత్ భారత దేశానికి స్ఫూర్తి దాయకంగా వుంది. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 కార్మిక కోడ్‌లుగా మార్చి కార్మికవర్గాన్ని బానిసలుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నది. 32 మంది తెలుగు ముద్దుబిడ్డలు ప్రాణాలర్పించి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని హోల్‌సేల్‌గా ప్రైవేటీకరణ చేయాలని బిజెపి పూనుకుంటున్నది. గోమాతను రక్షించాలని, దేవాయాలను కాపాడాలని ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి నిరంతరం ఆందోళన చేస్తున్నది. ఆధునిక దేవాలయంగా భాసిల్లుతూ లక్షలాది మందికి ఉపాధి కల్పించి, విశాఖ అభివృద్ధికి తోడ్పడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడవలసిన బాధ్యత కేంద్ర బిజెపి ప్రభుత్వానికి లేదా? విశాఖ స్టీల్‌పై నష్టాలనే నెపం వేస్తున్నది. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.4,950 కోట్లు మాత్రమే పెట్టుబడిగా పెట్టింది. కాని విశాఖ స్టీల్‌ప్లాంట్ ఇప్పటి వరకు రూ.44వేల కోట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు, డివిడెండ్ల రూపంలో చెల్లించింది. రూ.3లక్షల కోట్ల విలువైన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రూ.1300 కోట్లకు కారుచౌకగా విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టాలనే కేంద్ర ప్రభుత్వ కుట్రకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు ప్రజల ఆత్మగౌరవం కాపాడటానికి యావత్ ప్రజానీకం పోరాడాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపునిస్తున్నది.

# రికార్డు టైంలో సినిమా కంప్లీట్ చేయనున్న రవితేజ



క్రాక్ సినిమాతో మంచి స్పీడుమీదున్నాడు టాలీవుడ్ యాక్టర్ రవితేజ. ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్న రవితేజ ప్రస్తుతం రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడు. త్రినాథరావు నక్కిన డైరెక్షన్ లో యాక్షన్ ఎంటర్ టైనర్ చేస్తూనే..నూతన దర్శకుడు శరత్ మండవతో ఇటీవలే కొత్త సినిమాను లాంచ్ చేశాడు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. రవితేజ ఈ సినిమాను రికార్డు టైంలో పూర్తి చేయనున్నాడట. తాజా సమాచారం ప్రకారం కేవలం 30 రోజుల్లోనే..అంటే నెలలోనే షూటింగ్‌ను పూర్తి చేయబోతున్నాడని జోరుగా చర్చ నడుస్తోంది. అంతేకాదు ఈ చిత్రానికి మాస్ మహారాజా రూ.8 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడని సమాచారం. యాక్షన్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ చిత్రంలో మజిలీ ఫేం దివ్యాంక కౌశిక్ హీరోయిన్ గా నటిస్తోంది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మిగితా వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆఫర్ ఇచ్చాడు..నో చెప్పాను



కన్నడ బ్యూటీ రష్మిక బాలీవుడ్ స్టార్ హీరో సినిమాని ఎందుకు రిజక్ట్ చేసిందో చెప్పింది. ప్రస్తుతం అమ్మడు మిషన్ మజ్ను, గుడ్ బై వంటి పలు హిందీ సినిమాలు చేస్తోంది. ఈ సినిమాల కన్నా ముందే అమ్మడికి షాహిద్ కపూర్ తో నటించే ఛాన్స్ వచ్చింది. తెలుగులో నాని నటించిన జెర్సీ సినిమాని హిందీలో రీమేక్ చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ గా రష్మికని తీసుకోవాలని అమ్మడిని సంప్రదిస్తే రిజక్ట్ చేసిందన్న వార్తలు వచ్చాయి. దీనిపై ఇప్పుడు క్లారిటీ ఇచ్చింది అమ్మడు. షాహిద్ కపూర్ జెర్సీ సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ వచ్చినా వదులుకున్నానని తెలిపింది. అందుకు కారణం కూడా చెప్పింది. తెలుగు జెర్సీలో నటించిన శ్రద్ధా శ్రీనాథ్ లాగా తాను నటించలేనని తెలిపింది. ఆ పాత్రకు ఆవిడే న్యాయంచేయగలదని భావించి షాహిద్ సరసన వచ్చిన ఛాన్స్ వదులుకున్నానని స్పష్టం చేసింది.

# ఇలియానా మెడలో స్టైలిష్ లాకెట్.. అందరి దృష్టి దానిపైనే..!



గోవా బ్యూటీ ఇలియానా ఒకప్పుడు తన అందచందాలతో కుర్రకారుని ఎంతగా ఆకర్షించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మధ్య సినిమా ఆఫర్స్ ఇల్లీ బేబికి కాస్త తగ్గాయి. దీంతో ప్రియుడు ఆండ్రూ నీబోన్‌తో విలువైన సమయం గడపడంతో పాటు సోషల్ మీడియాలో తన గ్లామర్ షోతో రచ్చ చేస్తూ వస్తుంది. అయితే ఒక్కోసారి నెటిజన్స్ దృష్టి ఇలియానా డ్రెస్సెస్, ఆమె ధరించే ఆభరణాలపైన పడుతుంది.

తాజాగా ఇలియానా మెడలో ఉన్న స్పెషల్ లాకెట్‌పై అభిమానులు దృష్టి సారించారు ఇలియానా మెడలో ఉన్న లాకెట్ ఏ బ్రాండ్.. దాని ప్రత్యేకత ఏమిటి? దాని వెనక మీనింగ్ ఏమిటి? అంటూ ఆరాలు తీస్తున్నారు. నెక్లెస్‌లో స్పిరిట్ ఐ పెండెంట్ .. ఈవిల్ ఐ లాకెట్ .. మల్టీ స్టాండ్ ఉమెన్ లాకెట్స్ అంటూ బోలెడన్ని వెరైటీలు ఉన్నాయి. ఇలియానా ధరించింది కాస్త డిఫరెంట్ అంటున్నారు . కాగా, ఈ భామ నటించిన ది బిగ్ బుల్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ సీజన్ లో ది బెస్ట్ వీక్షణలు సాధించిందని ఇలియానాతో పాటు.. ఇందులో నటించిన కథానాయకుడు అభిషేక్ బచ్చన్ కూడా ప్రకటించారు.

# నీ కల అతిత్వరలో నెరవేరుతుంది

సినిమా తారలకు కొండంత ఉత్సాహం అభిమానులు. ఎంతమంది అభిమానిస్తుంటే అంత ఆనందం వాళ్లకు. ఇప్పుడు సోషల్ మీడియా ట్రెండ్ నడుస్తోంది కదా. అభిమానులు డైరెక్ట్‌గా సామాజిక మాధ్యమాల ద్వారా తమ అభిమాన తారలతో ముచ్చటిస్తున్నారు. తారలూ నిత్యం వాళ్లతో టచ్‌లో ఉంటున్నారు. యువ కథానాయిక కియారా అద్వాణీకి అభిమానులు బాగానే ఉన్నారు. తాజాగా ఓ అభిమాని మిమ్మల్ని కలవడం నా జీవిత కల అంటూ ట్వీట్ చేశాడు. "కియారా మీరు నాకు ఆదర్శం.

మిమ్మల్ని కలవడం నా జీవిత కల. మీరు షూటింగుల కోసం దిల్లీ వచ్చినప్పుడు కలవాలనుకున్నా వీలుకాలేదు. కానీ ఈసారి మిమ్మల్ని కలుస్తాను"అని ట్వీట్ చేశారు. దానికి కియారా స్పందించింది. "కలలు అతి త్వరలో నెరవేరుతాయి' అంటూ రిప్లై ఇచ్చింది కియారా. ఆమె అభిమానికి అంత వినమ్రంగా సమాధానం చెప్పడంతో నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఆమె ప్రస్తుతం 'భూల్ భులయ్యా 2', 'షేర్షా' తదితర చిత్రాల్లో నటిస్తోంది.



# రామాయణం సీరియల్ మళ్లీ ప్రసారం..



పాపులర్ సీరియల్ రామాయణం మళ్లీ ఈ ఏడాది కూడా టీవీల్లో ప్రసారం కానున్నది. రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ 1987-88 సంవత్సరాల్లో దూర్‌దర్శన్‌లో ప్రసారం అయ్యింది. ఆ సీరియల్‌ను గత ఏడాది లాక్‌డౌన్ సందర్భంగా మళ్లీ ప్రసారం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది కూడా ఆ ఫేమస్ సీరియల్ ప్రసారం చేయనున్నట్లు దీపికా చిక్లియా పేర్కొన్నది. రామాయణం సీరియల్ సీత పాత్ర పోషించిన దీపిక తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ఈ విషయాన్ని చెప్పింది. గత ఏడాది లాక్‌డౌన్ వేళ సీరియల్ ప్రసారం అయ్యిందని, చరిత్ర మళ్లీ పునరావృత్తం అవుతున్నట్లు అనిపిస్తోందని ఆమె అన్నారు. అరున్ గోవిల్ ఆ సీరియల్‌లో రాముడి పాత్రను పోషించారు. ఈ ఏడాది స్టార్ భారత్ టీవీలో రామాయణం సీరియల్ ప్రసారం కానున్నది. రాత్రి ఏడు గంటలకు ఆ సీరియల్ లైవ్ అవుతుంది.



# 'ఆర్‌సి 15'లో జర్నలిస్టుగా రష్మిక?

*రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో 'ఆర్‌సి 15'వర్కింగ్ టైటిల్‌తో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన కథానాయికగా నటించనుందని సమాచారం. అయితే ఆమె ఇందులో జర్నలిస్టుగా కనిపించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే శంకర్ చెప్పిన కథ నచ్చడంతో నటించేందుకు అంగీకరించిందట. అయితే అధికారికంగా చిత్రబృందం ఎక్కడా ప్రకటించలేదు. సినిమా జులై 15న సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉందని సమాచారం. రాజకీయ నేపథ్యంగా ఈ సినిమా తెరకెక్కనుందని రామ్‌చరణ్ ఇందులో ముఖ్యమంత్రిగా కనిపించనున్నారని ముమ్మరంగా వార్తలు వినిపిస్తున్నాయి.*

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

# కల్పించడమే లక్ష్యం

**జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన విజయ్ సాయి రెడ్డి**




విశాఖపట్నం : నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్షంగా ముందుకెళ్తన్నామని రాజ్య సభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి పెర్కొన్నారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ . జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వై .ఎస్ .ఆర్ కాంగ్రెస్ పార్టీ విధి విధానాల మేరకు మరియు ప్రగతి భారత్ ఫౌండేషన్ సహకారంతో చేపడుతున్న జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను రాజ్య సభ సభ్యులు సర్కిట్ హౌస్ లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లడుతూ 4 వేలు మందికి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ జాబ్ మేళాలో 75% మహిళలకు ఆవకాశం కల్పిస్తునట్లు వెల్లడించారు .10 నుండి పిజి చదివిన 24 వయస్సు నుండి 38 సంవత్సరాలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కోవిడ్ కారణంగా ముందుగానే దరఖాస్తు తీసుకోని తరువాత ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందన్నారు. అందులో బాగంగా ఈనెల 24,25 బీచ్ రోడ్డులో ఉన్న కన్వేషన్ సెంటర్ లో అలాగే 25న విజయనగరం, మే 2 న శ్రీకాకుళం లో జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు .

కార్యక్రమంలో వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె .రాజు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



**సచివాలయంలో ఐదవ బ్లాకులో రెవెన్యూ (సిసిఎల్ఎ) ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం, రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్. హాజరైన సివియర్ ఐఏఎస్ అధికారులు నీరబ్ కుమార్ ప్రసాద్, ఉషారాణి తదితరులు.**

# 3.9 కోట్ల వ్యయంతో ఉత్తరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజక వర్గం పరిధి లో 3 .9 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అబివృద్ధి పనులకు సంబందించి రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేసారు. ఈమేరకు ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె .రాజు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో పర్యటించి 3 కోట్ల, 92 లక్షల, 58 వేల రూపాయలు విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా 51 వ వార్డు ఏకలవ్య కాలనీ లో బీటీ రోడ్స్, సి సి రోడ్స్ , ఆర్ సి సి కల్వర్టు లకు,

అలాగే 49 వ వార్డు లో ఎస్ ఆర్ నగర్ లో సామాజిక భవనం మొదటి అంతస్తు నిర్మాణ పనులు 48 వ వార్డు ఇందిరా నగర్ లో సీవెజ్ కాలువలకు, 55 వార్డు ధర్మా నగర్ లో హైవే సర్వీస్ రోడ్డు పక్కన మురుగునీటి కాలువలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా విశాఖ నగరాన్ని ఒక సుందర నగరంగా తీర్చిదిద్ది అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయడమేకాక ఈ నగరాన్ని మురికివాడ రహిత నగరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ,పార్లమెంట్ సభ్యులు . ఎం.వి.వి సత్యనారాయణ , జీవీఎంసీ మేయర్ హరి వెంకట కుమారి , జీవీఎంసీ కమిషనర్ సృజన , జీవీఎంసీ డిప్యూటీ మేయర్ లు జియ్యాని శ్రీధర్, కటుమూరి సతీష్, రాష్ట్ర కార్యదర్శులు సనపల చంద్రమౌళి, రొంగళి జగన్నాథం, మరియు వార్డు కార్పోరేటర్ లు రెయ్యి వెంకటరమణ, అల్లు శంకర్ రావు, శశికళ, వార్డ్ ఇంచార్జి గుత్తలనీలి తిరుమల దేవి, నీలి రవి,మరియు జీవీఎంసీ అధికారులు ఇతర ఇంజనీరింగ్ అధికారులు, మాజీ కార్పొరేటర్లు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## ఉదయం పూట సందర్శనలు నిలిపివేత

**– విశాఖ శ్రీ శారదాపీఠం నిర్ణయం**

విశాఖపట్నం : కరోనా వ్యాప్తి చెందుతున్న కారణంగా భక్తుల సందర్శన సమయాల్లో విశాఖ శ్రీ శారదాపీఠం మార్పులు చేపట్టింది. ఉదయం పూట భక్తుల రాకపోకలను పూర్తిగా నిలిపివేసింది. సాయంత్రం 4:30 గంటల నుంచి 6:00 గంటల మధ్య మాత్రమే భక్తులను అనుమతించాలని నిర్ణయించింది. ఈ మార్పులు తక్షణమే అమలులోకి వస్తాయని పీఠం శ్రీకార్యం ఒక ప్రకటనలో తెలిపింది. పీఠంలోని దేవతామూర్తుల ఆలయాల్లో నిత్యపూజలు, కైంకర్యాలు యథావిధిగా కొనసాగుతాయని ప్రకటించింది. భక్తుల పేరిట నిర్వహించే అర్చనలు, అక్షరాభ్యాసాలు కొంతకాలం పాటు నిలిపివేస్తున్నట్లు తెలిపింది. కరోనా వ్యాప్తి చెందుతున్న కారణంగా విధించిన ఈ ఆంక్షలను భక్తులంతా గమనించి సహకరించాలని ఓ ప్రకటనలో కోరింది.



# మూడవ జోన్ వార్డు పరిధిలో పర్యటించిన జివిఎంసి మేయర్, కమిషనర్





విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మరియు కమిషనర్ డా. జి. సృజన కలసి మూడవ జోన్ 25వ వార్డు పరిధిలో గల బి.టి.ఆర్. కోలనీ ప్రాంతాలలో సంబంధిత కార్పొరేటర్ సారిపల్లి గోవింద రాజుల వెంకట అప్పారావు అధ్వర్యంలో పర్యటించారు. కోలనీలో హౌసింగ్ కార్పొరేషన్ వారి నిర్మించిన గృహాలను పరిశీలించి, చాల సంవత్సరాల క్రితం నిర్మించబడి నందువలన, వాటికి రిపేర్లు చేపట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడ ప్రజలతో మాట్లాడుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూగర్భ డ్రైనేజ్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేటట్లు చూడాలని సంబంధిత పర్యవేక్షక ఇంజినీరును ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పధకాలు గూర్చి ప్రజలకు వివరించి అర్హులైన వారు వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రక్కన గుడిసెలు వేసుకొని నివసిస్తున్న కుటుంబాలకు గృహ నిర్మాణ పధకం అందేటట్లు తగు చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులకు సూచించారు. కాలనీ వాసులు ఒక అసోషియేషన్ ఏర్పాటు చేసుకొని దాని ద్వారా కోలనీ సమస్యలు తీర్చుకోవడానికి సంక్షేమ పధకాలు అందించడానికి వీలు పడుతుందని మేయర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. కాలనీ దగ్గర లో గల ఖాళీ స్థలంలో పేరుకుపోయిన చెత్తను, గృహ నిర్మాణ వ్యర్థాలను వెంటనే తొలగించడానికి తగు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళికా విభాగపు అధికారులను ఆదేశించారు. కోలనీ వాసుల నుండి చెత్తను తడి-పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించడానికి అనువుగా పరిస్థితులు కల్పించేందుకు మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, కాలువలో వ్యర్థాలు పడవేయకుండా తగు జాగ్రత్తలు ప్రజలు పాటించడానికి అవగాహన కల్పించాలని చీఫ్ మెడికల్ ఆఫీసరు అఫ్ హెల్త్ ను కమిషనర్ ఆదేశించారు. కాలనీలో మంచి నీరు సరఫరా గూర్చి మేయర్ విచారించిన మీదట, ఆ కోలనీ వాసుల కోరిక మేరకు నీటి సరఫరా టైమింగ్స్ ను మధ్యాహ్నం నుండి ఉదయం పూట మార్పుకు తగు చర్యలు తీసుకోవాలని మేయర్ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజినీరు వారిని ఆదేశించారు.



ఈ పర్యటనలో ఉత్తర నియోగపు వై.ఎస్.ఆర్.సి.పి. ఇంచార్జ్ కె.కె.రాజు, జివిఎంసి ప్రధాన ఇంజినీరు ఎం. వెంకటేశ్వరరావు, సి.ఎం.ఓ.హెచ్. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, మూడవ జోనల్ కమిషనర్, పర్యవేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, జోనల్ స్థాయి పట్టణ ప్రణాళిక, యు.సి.డి. అధికారులు, సహాయక ఇంజినీరు(నీటి సరఫరా) విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



*ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, జననేత, మన అందరి ప్రియతమ నేత గౌరవనీయులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా శుక్రవారం వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా విశాఖ లో పార్టీ ప్రారంభం నుంచి తమతో కలసి నడిచిన పలు అంశాలు ప్రస్తావించారు.*

## ఏసీబీ వలలో భారీ అవినీతి చేప



శ్రీకాకుళం: ఏసీబీ వలలో భారీ అవినీతి చేప చిక్కింది. రణస్థలం పంచాయతీ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్, పైడిభీమవరం పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న వెంకట్రావుపై ఏసీబీ అధికారులు పంజా విసిరారు. అక్రమ ఆస్తులు కుడబెట్టారనే ఆరోపణలు రావడంతో ఏసీబీ ఆయన ఇంట్లో సోదాలు చేపట్టింది. కార్యాలయంతో పాటు ఏకకాలంలో మూడు చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. భారీగా నగదు, ఆభరణాలు, కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాకుళం ఏసీబీ డీఎస్పీ రామమూర్తి ఆధ్వర్యంలో దాడులు కొనసాగుతున్నాయి. పూర్తి సమాచారం అందవలసి ఉంది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com